ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

PRAJAVANI ప్రజావాణి

ఆదివారం 06-07 -2025 | సంపుటి: 27 సంచిక: 94 | Sunday 06 -07- 2025 | Vol.No 27 Issue No .94 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



మిగతా2లో..

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై5 : చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్



మిగతా2లో..

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



హైదరాబాద్,జూలై5: భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రావ ంచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక

మిగతా2లో..

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

హైదరాబాద్,జూలై5 :అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల

మిగతా2లో..

# భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్



సిమ్లా,జూలై5 : హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు

మిగతా2లో..

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క**



హైదరాబాద్,జూలై5 :కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే... ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో

మిగతా2లో..

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జూలై5 : రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా

మిగతా2లో..

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ
- ఎంఎస్‌కె ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం



అమరావతి,జూలై5 : రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు

మిగతా2లో..

# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

- మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం



హైదరాబాద్,జూలై5 : కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున

మిగతా2లో..

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

# భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ- సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయ పాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం ఇచ్చింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది.

# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పొరకం

మురుగునీరు పారుతుం డటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

## - స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్




నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవలే నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి అదనపు కలెక్టర్ కు తెలిపారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు.టాస్క్ ఫోర్స్,స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ, విద్యాశాఖ, ఆర్టీవో, ఆర్టీసీ, అటవీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఇటీవల కళాశాలలో కొత్తగా విద్యార్థులు చేరారని, ఈ రెండు, మూడు రోజులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి సుదర్శన్ తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన డీపీఓ బిక్షపతి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాఖల వారీగా అధికారులు డ్రగ్స్ నిషేధం పై ఒక టార్గెట్ ను నిర్దేశించుకుని పని చేయాలని ఆయన సూచించారు.వచ్చే సమావేశానికి ఆర్టీసీ డి ఎం కూడా హాజరు అయ్యేటట్టు చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సి సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు. అనంతరం వీసీ హాల్ లో డీ ఎల్ ఎస్ ఏ సమావేశం నిర్వహించగా అదనపు కలెక్టర్ కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తహసీల్దార్లు పాటించాల్సిన నిబంధనల గురించి తెలిపారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

హైదరాబాద్,జూలై5 : ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# అల్లూరి సీతారామరాజు దొడ్డి కొమరయ్య లకు ఘన నివాళి







కాప్రా/జులై 05(విజన్ ఆంధ్ర ప్రతినిధి): చర్లపల్లి డివిజన్ పరిధిలో ని ఈ సి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి మరియు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు, దొడ్డి కొమరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ సత్తిరెడ్డి మాట్లాడుతూ అల్లూరు సీతారామరాజు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని కోరారు. ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి జగ్గరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు విప్లవకారుడుగా స్వాతంత్ర సాధన కోసం మన్యం ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ పాలకులకపై పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ పాలకులు అల్లూరి సీతారామరాజును కపటంతో మట్టుపెట్టారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి మనకందరకు ఆదర్శప్రాయం అని తెలిపారు. దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరుడుగా నిలిచి తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేశారని అన్నారు. ఆనాడు నిజాం సర్కార్ కు తాబేదారులుగా ఉన్న దేశ్ముఖులు ప్రజలను దోపిడీ చేస్తూ పోయారని దానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడయ్యారని చెప్పారు. ఆనాటి పోరాట యోదులను స్ఫూర్తిగా తీసుకొని, మతతత్వ శక్తులకు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, కోశాధికారి బాలిరెడ్డి, సహాయ కార్యదర్శి హరిప్రసాద్ శ్రీమన్నారాయణ, జి రోజా రాణి, సంజయ్ తదితరులు ఈ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వాచస్పతి, భాను కుమార్, బీవీ రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభ్యులందరూ పోరాటయోధుల చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్ధం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రజల ప్రాణ రక్షనే మాకు ముఖ్య లక్ష్యం అని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను గౌరవిస్తూ పాటించాల్సిన అవసరం ఉందని వాహనదారులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పకుండా ఉపయోగించాలని,కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించగలమని పోలీస్ శాఖ అవిశ్వాసం వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. ఈ సూచనలు ప్రతి ఒక్కరు పాటించడం ద్వారా మన జీవితాలను ఇతరుల ప్రాణాలను కాపాడగలమని తెలిపారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని తెలిపారు. యువకులు డ్రగ్స్,గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటి అలవాటు వల్ల అవి వ్యసనంగా మారే అవకాశం ఉంటుందని,కావున వాటిని ఆదిలోనే తుంచి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు నారాయణపేట పోలీసులు సంతోష్,సురేష్,సుధాకర్,తది తరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగులకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యావ్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్దతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అవసరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం సంసిద్ధం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ, జూలై 5(విజన్ ఆంధ్ర): విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (NDMA) అధికారులకు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చిన NDMA అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్, అండర్ సెక్రెటరీలు అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ జిల్లా కలెక్టర్‌ను ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో NDMA ఉన్నట్లుగానే జిల్లా స్థాయిలో జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ (DDMA)ని ఏర్పాటు చేశామని, ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేశామని వెల్లడించారు. వివిధ సందర్భాలలో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేశామని, ప్రత్యేకించి వడదెబ్బ, వరదలు, తుఫానులు, ప్రమాదాలు వంటి సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. నల్గొండ జిల్లా తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ, ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఆయా సమయాల్లో ఎలా స్పందించాలో స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆమె చెప్పారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ తరఫున జిల్లాలో 12వ పోలీస్ బెటాలియన్ ఉందని, ఒక కంపెనీ దళాలకు (సుమారు 80 నుండి 100 మంది) విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.NDMA జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ, జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021లో ఆపదమిత్ర వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాలలో ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తున్నామని, విపత్తుల సమయంలో అవసరమైన వనరులను కూడా సమకూరుస్తున్నామని తెలిపారు. ఆపదమిత్రుల శిక్షణ, విపత్తుల్లో వారు తీసుకోబోయే చర్యలపై అవసరమైన సహాయం అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 05 ( విజన్ ఆంధ్ర ) : బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శనివారం ధారూర్ మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు,సూపర్ వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ.. ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైనచో పాత ఫోటోలు తొలగించి, ఓటర్లకు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని,కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పులు , పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు, ఎలక్షన్ డి టి అనిత బూత్ లెవెల్ అధికారులు, పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి 10,000 చొప్పున 1,30,000/- రూ. జరిమానా విధింపు



చిత్తూరు, జూలై 05 ( విజన్ ఆంధ్ర ): జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆద్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 13 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈ రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ కుమారి ఉమా దేవి వాహనదారులకు 13 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 1,30,000/- రూ.లు జరిమానా విధించడం జరిగింది. ఈ 1 సం. 7 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 1624 మందికి సుమారు 1 కోటి 62 లక్షల 40 వేల(1,62,40,000) రూపాయల ఫైన్ విధించడం జరిగింది. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జూలై 05 (విజన్ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యార్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియజేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## కౌలు రైతు దేవేందర్ అప్పుల బాధతో ఆత్మహత్య

### నాచారం గ్రామానికి చెందిన కౌలు రైతు బండారు దేవేందర్ కుటుంబాన్ని ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోండి : రవి పటేల్



భూపాలపల్లి జిల్లా 05 జులై (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా నాచారం గ్రామానికి చెందిన యువ కౌలు రైతు బండారు దేవేందర్ అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది.బండారు దేవేందర్ తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమిని అమ్మకాని పెట్టి అప్పులు తీరుస్తూ వచ్చారు. అయినా అప్పుల భారాన్ని తట్టుకోలేక చివరికి కౌలు వ్యవసాయంలో నష్టపోయి ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఆయనకు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.ఈ ఘటన తెలుసుకున్న తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ నాచారం గ్రామానికి వెళ్లి దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించారు. దహన సంస్కారాలకు సహాయంగా రూ. 2000 నగదు అందజేసి, పాడె మోసి ఊరేగింపుగా పలు స్థానికులతో కలిసి చివరి యాత్రలో పాల్గొన్నారు.రవి పటేల్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మాట్లాడుతూ..దేవేందర్ కుటుంబం ప్రస్తుతం ఎంతో కష్టాల్లో ఉంది. ఎవరైనా దాతలు, మంచి మనసున్న వారు ఉంటే నేరుగా నాచారం గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి చేయూత ఇవ్వండి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: జిల్లా నాయకుడు గునికంటి విష్ణు , మోటాపోతుల సమ్మయ్య, అనంతుల సంపత్, పోలవేణి భాస్కర్, దుగ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా కు 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ సాగు కోసం నిర్దేశించిన 3500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగు పై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన 3500 ఎకరాల కు ఇప్పటి వరకు 54 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలను నాటడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను గుర్తించడంతోపాటు వారికి ఆయిల్ ఫామ్ తోటల సాగుతో వచ్చే లాభాల గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఒక్కో మండల వ్యవసాయ అధికారికి 50 ఎకరాల టార్గెట్ ను కలెక్టర్ నిర్దేశించారు.ఉద్యాన శాఖ పథకం అనుసంధానంతో మొక్కల సరఫరా,మొదటి 4 సంవత్సరాల అంతర పంటలకు,రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె చెప్పారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డీడీ కట్టించి జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ తోటల సాగు లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు రామలక్ష్మి,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ నుండి ప్రత్యేక అధికారి సత్యనారాయణ,జిల్లా ఉద్యానవన,పట్టు పురుగుల పెంపకం అధికారి సాయి బాబా,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,వ్యవసాయ శాఖ డీ డీ రాజరత్నం,అన్ని మండల వ్యవసాయ అధికారులు,ఉద్యానవన అధికారులు,విస్తరణ అధికారులు,ఆయిల్‌ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనుల పండువగా జగన్నాథ రథయాత్ర



నిజామాబాద్ జూలై05(విజన్ ఆంధ్ర): జై జగన్నాథ్.. జై జై జగన్నాథ్.. హరే రామ్.. హరే కృష్ణ.. నినాదాలతో ఇందూరు నగరం మార్మోగింది. ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జగన్నాథ రథయాత్ర వైభవోపేతంగా కొనసాగింది. నగరంలోని కంఠేశ్వర్ ఆలయం వద్ద పోలీస్ కమిషనర్ సాయి చైతన్య రథయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి రైల్వే కమాన్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్, బస్టాండ్, గాంధీచౌక్, పెద్ద బజార్, ఆర్ ఆర్ చౌరస్తా మీదుగా పులాంగ్, విజయలక్ష్మి గార్డెన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కళాకారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, దేవతామూర్తుల వేషధారణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథయాత్రకు ప్రముఖ ప్రవచనకర్త ప్రణవానంద దాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ వెంకట శివకుమార్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి



నిజామాబాద్ జూలై05:(విజన్ ఆంధ్ర): విద్యార్థులు పరిశోధన అంశాలపై అవగాహన పెంపొందించుకుంటే ఉన్నత విద్యలో ఎంతో ఉపయోగపడుతుందని గిరిరాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 'విద్యా రచనలు, ప్రాజెక్టు నివేదికలు అనే అంశంపై గురువారం కళాశాలలో ఒకరోజు కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కేవలం అవగాహన కల్పించుకోవడమే కాకుండా మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ జాన్ సుకుమార్ పరిశోధనా పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జాన్ సుకుమార్, శ్యాంకుమార్?ను కళాశాల తరపున సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాం కుమార్, డాక్టర్ గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ దండు స్వామి, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, గ్రంథపాలకులు పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు ప్రతిభ, నాగజ్యోతి, లావణ్య, రాజశేఖర్, దస్తప్ప, నికత్ ఫాతిమా, వసంత్ జాదవ్, స్థిత ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం



నల్గొండ, జూలై 5(విజన్ ఆంధ్ర): నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రహదారిలో రూ. 1.34 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బాలసదనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం ఆమె బాలసదనం నిర్మాణ పనులను పరిశీలించారు. బాలసదనం ఆవరణలోకి వర్షపు నీరు రాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సూచించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా, బాలసదనంలో అదనపు బ్లాకుల నిర్మాణానికి రూ. 60 లక్షల అదనపు బడ్జెట్ కావాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి కలెక్టర్‌ను కోరగా, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆమె ఆదేశించారు. ఈ పరిశీలనలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్ తదితరులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

## ఆషాడ మాసం సందడిగా గోరింటాకు వేడుకలు

**ఆషాడ మాసం పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గోరింటాకు వేడుకలు నిర్వహించారు**



భూపాలపల్లి జిల్లా 05 జూలై (విజన్ ఆంధ్ర): ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా మరియు లేడీస్ క్లబ్ ఆధ్యక్షురాలు ఏనుగు సునీత రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు అందరికీ పండుగ వాతావరణంలో గోరింటాకు పోటీలను నిర్వహిచడం జరిగింది. ఈ గోరింటాకు పోటీలలో విజేతలు అయినవారికి బహుమతులను సేవ ఆధ్యక్షురాలు చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షిస్తుందని, ఒంట్లోని వేడిని తగ్గిస్తుందని, గోరింటాకు అనేది సాంప్రదాయకంగా, సౌందర్య సాధనంగా, అలాగే ఆరోగ్యపరంగా అనేక ఉపయోగాలు కలిగి ఉందని గోరింటాకు జుట్టుకు బలాన్ని ఇవ్వడానికి, మరియు చుండ్రును తగ్గించడానికి ఉపయోగపడుతుందాని, ఆషాడ మాసం లో గోరింటాకు అలంకరణ తెలుగు వారి సంప్రదాయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా అర్బన్ ఏరియాలో ఏకధాటిగా పలుహాస్టల్ గురుకుల పాఠశాలలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 5: నారాయణరావుపేట మండలం గుర్రాల గోంధీ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికపరిశీలించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ బాగా చదవాలని ఆహారం బాగా తీసుకోవాలని తల్లిదండ్రులకు దూరంగ ఉన్నామని బెంగపడవద్దని ఉన్నత స్థాయి కి చేరితే మీకు మీ తల్లిదండ్రులకు గురుకులానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడే ఫోన్ నీ పరిశీలించారు. విద్యార్థులు కు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ నీ ఆదేశించారు. సిద్దిపేట అర్బన్ మండలంలో పిట్ట పల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు అనంతరం భోజన వసతి ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపల్లు ఆదేశించారు.

## యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో డీవైఎస్‌వోకు సన్మానం



నిజామాబాద్ జూలై05 (విజన్ ఆంధ్ర): జిల్లా యువజన, క్రీడా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్‌ను శుక్రవారం యోగా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

జిల్లాల్లో క్రీడాభివృద్ధికి కృషి చేయాలని యోగా అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. నగరంలో సరైన క్రీడాస్థలం లేదని.. దీంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వపరంగా జిల్లాకు కావాల్సిన సౌకర్యాలు అందించే విధంగా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, ఎక్సైజ్ సీఐ నగేష్, అధ్యక్షురాలు ఐశ్వర్య, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి కమలావాణి, లోహిదాస్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్స్, సస్పెక్ట్ లకు గంజాయి కేసులో ఉన్న నిందితులకు సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సత్ప్రవర్తన గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ఏసీపి రవీందర్, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని సత్ప్రవర్తనతో మెలగాలి

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 5: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ప్రతి ఒక్క రౌడీ షీటర్, సస్పెక్ట్స్ వారి వివరాలు, మరియు కుటుంబాల వివరాలు మరియు వారి స్నేహితుల వివరాలు, చేసిన నేరాల వివరాలు, వారు చేసిన చివరి నేరం, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకోవడంతెలుసుకున్నారు జరిగింది.. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగే రౌడి షీటర్ లకు, సస్పెక్ట్ లకు పోలీస్ సహకారం ఎల్లపుడూ ఉం టుందని, అలాగే మళ్లీ నేరాలకు పాల్పడే రౌడీ షీటర్ల పై పీడి యాక్ట్ నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు పై నిరంతరం నిఘా కొనసాగుతుందని భూకబ్జాలు సెటిల్మెంట్లు లలో తల దూర్చిన, అల్లర్లకు పాల్పడిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై



పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.. సాధారణ ప్రజల లాగా రౌడీ షీటర్లకు వారి కదలికల పై మరియు కార్యకలాపాలకు నిఘా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని, తీవ్రతరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతాం అన్నారు. సివిల్ పంచాయితీలలో, భూ పంచాయితీల విషయాలలో కలుగ చేసుకోని బెదిరింపులకు పాల్పడడాలు, ఎక్కడైన నేరాలకు పాల్పడిన, మహిళలపై వేధింపులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సప్త ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరి పని వారు, ఎవరి వ్యాపారాలు వారు, ఎవరి వృత్తి వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని, ముందు ముందు వీరి పై కూడా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందనీ, ప్రశాంతంగా బతకాలని, అలాంటి వారికీ పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్తు లో కూడా ఎలాంటి గొడవలకు వెళ్లకుండా సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు. గంజాయి కేసులో ఉన్న నిందితులపై నిఘా ఉంటుందని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉన్నట్లు ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, మరియు అక్రమ రవాణా చేయమని, సత్ప్రవర్తనతో ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రూరల్ సర్కిల్ ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు

**జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె**

**జాతీయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 5 ( విజన్ ఆంధ్ర ): పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కొత్తగా నాలుగు కార్మిక కోడులను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జక్కుల రాజుగౌడ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దయాకర్, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మామిడి శ్యాంసుందర్ అన్నారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, అధ్యక్షతన జాతీయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్, రాజుగౌడ్, గంగుల దయాకర్, మామిడి శ్యాంసుందర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సులభతరం చేసి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడం కోసమే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చారని వాటిని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూలై 9 వ తేదీన జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ



ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింపజేసి 210 దినాలు 800 రూపాయల కూలీని పెంచాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జాతీయ సమ్మెను జయప్రదం చేయడంలో భాగంగా జులై ఏడవ తేదీ సోమవారం వెయ్యిస్తంభాల గుడి నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జులై 9న సమ్మెలో భాగంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు వేలాది మందితో కార్మిక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని వేలాది మంది కార్మికులు ప్రజలు పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆలకుంట యాకయ్య బానోతు వెంకన్న, ఎన్ ఓదెలు, మైముద్ ఖాన్, డి భాను నాయక్ లు పాల్గొన్నారు.

## కొండపాకమండలకేంద్రంలో గల బిసి గురుకులకళాశాలతో పాటు పలు హాస్టల్లో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా( విజన్ ఆంధ్ర) ప్రతినిధి. 05 జూలై: కొండపాక మండల కేంద్రంలోని పాత మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని ప్రిన్సిపల్ నీ ఆదేశించారు. దుద్దెడులో గల సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ హాస్టల్లో సైతం తనిఖీ చేశారు పిల్లలకు సరైన సమయంలో కామన్ డైట్ మేముమెనూ ప్రకారం భోజన ఏర్పాట్లు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు, చేర్యాల మండలం కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలించారు దినసరి హాజరు పట్టిక నపరిశీలించాలి. మౌలిక వసతులు ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు విద్యార్థుల యొక్క సమస్యల గురించి మాట్లాడేందుకు ఫోను సైతం తనిఖీ చేశారు వంటగది పరిశీలించి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కూరగాయలు మేలి రకమైన వంట సామాగ్రిని వాడుతూ రుచికరమైన భోజనాలు అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు

## నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన మారం జగదీశ్వర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 5 (విజన్ఆంధ్ర): టీ ఎన్ జి ఓస్ కేంద్ర సంఘ అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజక వర్గంలో ఉద్యోగ కుటుంబాలు ఎక్కువ అని వారందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఉద్యోగుల కుటుంబ సభ్యునిగానే ఉంటున్నానని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని,వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల కుటుంబ సభ్యునిగా ఉంటూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి ఉద్యోగుల పక్షాన



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్,కోశాధికారి పనికేల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,కేంద్ర సంఘ నేత రాము నాయక్,రాగి శ్రీనివాస్, లక్ష్మి ప్రసాద్, నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట అధ్యక్షులు దాస్య నాయక్,జిల్లా నేతలు కత్తి రమేష్,ఆకుల రాజమౌళి,సురేష్,రామ్ ప్రసాద్,శ్రీనివాస్,పృథ్వి,రాజేష్ ఖన్నా,ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య పాల్గొన్నారు.

## బాల భవన్ లకు అధిక నిధులు కేటాయించాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక



సిద్దిపేట జిల్లా ( విజన్ ఆంధ్ర) ప్రతినిధి జూలై 5: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ నేషనల్ బాల భవన్ దేశం లో ని ఒక స్వయం ప్రతిపత్తి కలి గిన జాతీయ ప్రభుత్వ సంస్థ. ఈ సంస్థను జాతీయ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. %శ్రీ%1956 వ సంవత్సరంలో నాటి ప్రధాన మంత్రి పండిట్ జవహ ర్ లాల్ నెహ్రూ స్థాపించారు. జవహర్ బాల భవన్ సంస్థ దేశ వ్యాప్తం గా 5, సంవత్స రాల నుండి 16 సంవత్సరాల వయస్సు కలిగిన బాలలకు సృజనాత్మక ఆలోచనలు పెం పొందించే వివిధ కళలను క ళా రూపాలను నేర్పించే కార్య కలాపాలను అందించేందుకు స్థాపించారు బాలల సమగ్ర వ్యక్తిత్వ వికా సం మనో వికాసానికి దోహద పడుతుంది. చిత్రలేఖనం సం గీతం, నాట్య రంగంలో ప్రావీ ణ్యం అందిస్తూ వివిధ రకాల వయోలిన్, మృదంగం లాంటి వాయిద్యాల శిక్షణ కల్పించా లని అనుభ వజ్ఞ లైన కళలకు చెందిన గురువులచే బాలల కు శిక్షణ అందించాలనేదే జవ హర్ బాల భవన్ సంస్థల లక్ష్యం గా ఏర్పాటు చేసారు. 1966 జూన్ 23, వ, తేదీన హైదరాబాద్ లో ప్రారంభించ బడిందిబాలలకు వివిధ కళలలో శిక్షణ తో పాటు నిష్ణాతు లైన బాలలకు బాలశ్రీ, బాలరత్న, బాల సూర్య లాంటి అవార్డు లను కూడా ఈ సంస్థ ద్వారా అంద చేస్తుందిజవ హర్ బాల భవన్ కేంద్రా లను ఉమ్మడి రాష్ట్రం లో జి ల్లా రెవెన్యూ డివిజన్ కేంద్రా ల్లో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ఒక సూపరెండెం ట్ నృత్య మాస్టర్, సంగీత మాస్టర్ మరియు వాయిద్య పరి కరాలలో శిక్షణ ఇవ్వగలి గే ఒక శిక్షకుణ్ణి కూడా ఏర్పా టు చేశారు. సాయంత్రం పాఠశాల వదిలి న వెంటనే జవహర్ బాల భవ న్లు పనిచేస్తాయి. జిల్లా విద్యా శాఖాధి కారి ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు పనిచేస్తాయి. శ్రీమతి ఇందిరా గాంధీ మొద టి జాతీయ బాలభవన్ సంస్థ కు చైర్ పర్సన్ గా నియ మిం చారుఅంతటి ప్రాముఖ్యత ను ఈ సంస్థకు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం జవహర్ బాల భవన్ వ్యవస్థ లోప భూయిష్టంగా అడ్రస్ లే ని సంస్థగా నిర్వీర్యంగా మారి భావి భారత పౌరులుగా పిల్ల లను తీర్చి దిద్దాలనే సత్సం కల్పం తో ప్రారంభించిన బాల భవన్ సంస్థను తిరిగి ప్రాణం పోసి నూత నుత్తేజంతో పని చేసే విధంగా ప్రభుత్వం చొర వ తీసుకుని సంబంధించి న అధికారులను యంత్రాంగా న్ని సంసిద్ధం చేయాలని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

## స్టేట్ డ్యూటీ మీట్ కు ఎంపికైన జాగిలం బ్రేవో

**బ్రేవో ఉత్తమ ప్రదర్శన పట్ల అభినందించిన ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్**



భూపాలపల్లి జిల్లా 05 జులై (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగానికి చెందిన జాగిలం జోనల్ డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ నెల 2,3 తేదీలలో రామగుండము కమీషనరేట్ పరిధిలో జరిగిన జోనల్ డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ డ్యూటీ మీట్ కు ఎంపికైన జాగిలం బ్రేవో,దాని హేండిలర్ పి.రమేష్ లు. పేలుడు పదార్దాలను గుర్తించే విభాగములో జోన్ -1 లో ప్రధమ స్థానంలో నిలిచిన జాగిలం. జాగిలం ఉత్తమ ప్రదర్శన పట్ల ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్ అభినందనలు తెలియజేశారు.

## వికసించిన బ్రహ్మ కమలం



నిజామాబాద్ జూలై05 (విజన్ ఆంధ్ర): హిమాలయాల్లో మాత్రమే వికసించే బ్రహ్మకమలానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ పుష్పం అరుదుగా మాత్రమే పూస్తుంది. అలాంటి బ్రహ్మ కమలం ప్రస్తుతం నిజామాబాద్? జిల్లాలోనూ విరబూసింది. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఏడీఈ తోట రాజశేఖర్ దంపతులు నిజామాబాద్ నగరంలో నివాసం ఉంటున్నారు. వీరు కర్ణాటక రాష్ట్రంలోని మురుడేశ్వర్ నుంచి గతంలో మొక్కను తీసుకువచ్చి తమ ఇంటి ఆవరణలో నాటారు. ప్రస్తుతం ఆ మొక్కకు మూడు పువ్వులు పూశాయి. అలాగే పోతంగల్ మండల కేంద్రంలో జింగరి గంగాధర్, జయశ్రీ దంపతులు బ్రహ్మకమలం మొక్కను బద్రీనాథ్ నుంచి తెచ్చారు. ఆ మొక్క సైతం పుష్పించింది. ఈ సందర్భంగా ఆ పువ్వులకు ప్రత్యేక పూజలు చేశారు.

## అభివృద్ధి చూసి ఓటేయ్యండి.. సభ్యులకు అధ్యక్ష అభ్యర్థి విన్నపం



నిజామాబాద్ జూలై05 (విజన్ ఆంధ్ర): గతంలో తాము చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని మాణిక్ భవన్ పాఠశాల ( శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల) కార్యవర్గం అధ్యక్ష అభ్యర్థి ఇంగు శివప్రసాద్ కోరారు. నిజామాబాద్ నగరంలోని హెూటల్లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు..

గతంలో రెండు సంవత్సరాలుగా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు శివప్రసాద్? చేపట్టామన్నారు. ఇప్పటికే పాత భవనాలను మరమ్మతులు చేయించి పాఠశాలను ఉత్తమంగా తీర్చిదిద్దామన్నారు. విద్యార్థుల ఉన్నతికి, పేద వైశ్య విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందిస్తామన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ నెల 6న ఎన్నికలు..

సభ్యులు ఈ నెల 6న మాణిక్ భవన్ పాఠశాల లో జరిగే సంఘం ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. తమ బ్యాలెట్ నెంబర్ 1 కి ఓటేసి, తమ ప్యానెల్?ను గెలిపించాలన్నారు. సమావేశంలో వైశ్య ప్రతినిధులు రాజశేఖర్, సతీష్ కుమార్, అరుణ్ కుమార్, రాఘవేంద్ర, వీరేందర్, సత్యప్రసాద్, శ్రీనివాస్, హరీష్ కుమార్, శ్రీధర్ గుప్తా, దీకొండ యశ్వంత్, పవన్ కుమార్, వెంకన్న, పాల్తి శ్రీనివాస్, రజినీకాంత్, సతీష్, విట్టల్, అమరేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి

**దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు.**
**విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించండి..**
**హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.**
**ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 5 (విజన్ఆంధ్ర): ప్రభుత్వ హాస్టల్స్‌లలో విద్యార్థి సంఘాల పేరుతో చందాలకు గాని వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని సూచించారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని , 400 మంది ఇప్పటికి పైగా ఉండే విద్యార్థుల కొరకు కనిస సౌకర్యాలు కరువయ్యాయని వాపోయారు. పాఠశాల అంటే మంచి విద్యాబోధన, ప్రభుత్వ మెను ప్రకారము ఆహారం అందేలా చూడాలని, విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి వారిపై ఫిర్యాదులు చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు కేటాయించే నిధులలో విద్యార్థి సంఘాలు వసూళ్లకు పాల్పడే బ్యాచులు ఉన్నన్ని రోజులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండదని పేర్కొన్నారు. అలాగని వార్డెన్ హెడ్మాస్టర్లు ప్రిన్సిపాల్ లు తప్పు చేస్తే విడిచి పెట్టే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు. ప్రతి ఆదివారం నాడు పండగ వాతావరణం ను తలపించలా కల్చరల్ ప్రోగ్రామ్లు ఏర్పాటు తో హాస్టల్ వాతావరణ ఉండాలని, ప్రతిరోజు గుడ్డుతోపాటు, చికెన్, మటన్ పండ్లు అందించాలని, విద్యార్థినులకు హాస్టల్కు వచ్చిన తర్వాత ఇల్లు గుర్తు రాకుండా ఉపాధ్యాయులు, వార్డెన్లు తల్లిదండ్రుల మాదిరిగా వారిని చూసుకోవాలని , వారి సొమ్మును దోచుకోవాలని చూస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. త్వరలోనే హాస్టల్ కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏమైతే ఉన్నాయో .. తనకు పంపించాలని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశలో.. ఎస్టి కమిషన్ చొరవ తీసుకుంటుందన్నారు. హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు, రెండు నెలల లోపు ఏర్పాటు చేస్తామన్నారు. లివిద్యార్థులతో ముఖాముఖిలి విద్యార్థినులతో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు ముఖాముఖి నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని హాస్టల్లో ఉన్న సమస్యలపై మాట్లాడాలని కోరగా.. హాస్టల్లో క్రీడస్థలం లేదని, వాటర్ ప్లాంట్ లేదని, క్లాసులు చెప్పేందుకు ప్రొజెక్టర్లు లేవని.. విద్యార్థులు కోరగా అన్ని ఏర్పాట్లు తానే దగ్గర ఉండే చేపిస్తానని.. అలాగే క్రీడల కోసం .. హాస్టల్ లో క్రీడా మైదానం ఏర్పాటు చేద్దామన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీలు ఉన్నత స్థాయిలో ఉండేలా మొదటినుండి ఇంగ్లీష్ ,హిందీ బాగా నేర్చుకోవాలని... తెలుగు మాట్లాడితే తెలంగాణలోనే ఉంటారని, హిందీ మాట్లాడితే ఇండియా అంతా తిరుగుతారని, ఇంగ్లీష్ మాట్లాడితే ఇతర దేశాల్లో సైతం వెళ్తుంటారని ఆయన పేర్కొన్నారు. చదువును ఇష్టపడి చదవాలని కష్టంతో చదివితే ఉన్నతశ్రేణిలో రాలేమని , విద్యార్థులు పోటీ తత్వంతో చదువులో పోటీ పడాలని , 10/10 మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని , ఎన్సిసి ,స్పొట్స్, క్రీడలలో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి గిరిజన విద్యార్థులు ఎన్నిక కావలసిన అవసరం ఉందన్నారు. జులై వడ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో తక్కువ శాతం విద్యార్థులు ఉంటున్నారని, కబడ్డీ , ఖో ఖో, ఆర్చరీ, విద్యలలో ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ ఎంపిటిసి సోము, కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్, జి బి ఎస్ ఎస్ కోశాధికారి, కార్యదర్శిగుగులోతు తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో వయోజన విద్య ఉల్లాస్ ఓపెన్ స్కూల్ లను నమోదును ఎక్కువగా పెంచాలని ఆదేశించినడి ఈవో శ్రీనివాస్



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 5: ULLAS (వయోజన విద్య) మరియు TOSS (ఓపెన్ స్కూల్) నమోదు పెంచాలి. –డిఈఓ ఈ.శ్రీనివాస్ రెడ్డి గారు సిద్దిపేట జిల్లా యందు వయోజనవిద్య (ఉల్లాస్)మరియు ఓపెన్ స్కూల్ SSC మరియు ఇంటర్మీడియట్ (TOSS) నమోదు పెంచాలని డిఈఓ ఈ. శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు. ఈరోజు ఉల్లాస్ టాస్ రాష్ట్ర బృందం జిల్లాలో పర్యటించి వారితో సమావేశమైన సందర్భంగా మండల విద్యాధికారుల సమావేశంలో డిఈఓ గారు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన ప్రాస్పెక్టస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ జిల్లా యందు అర్హత కలిగిన DRDA మరియుప్రధానఉపాధ్యాయుల సహకారంతో ఉల్లాస్ మరియు టాస్ నమోదు టార్గెట్లను పూర్తి చేయాలని డిఈఓ గారు తెలిపారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు 11/7/2025 వరకు గడవు ఉన్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో వయోజన విద్య DD శ్రీ వెంకట్ రెడ్డి స్వామి గారు, AMO శ్రీ భాస్కర్ గారు, ACGE లక్ష్మయ్య గారు, రాష్ట్ర బృందం సభ్యులు శ్రీ విజయకృష్ణ గారు, శ్రీ శివకృష్ణ గారు ఖాదీర్ మరియు అన్ని మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు తదుపరి బృంద సభ్యుల DPO, DRDO, DWO మహిళా సమైఖ్య కార్యాలయము,కోటిలింగాలు మరియు SHG గ్రూప్ సభ్యులు పొన్నాల గారిని కలిసి అడ్మిషన్ల గడువు వివరించారు.

# 215 సిఎంఆర్ చెక్కుల పంపిణీ

**ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది: ఎమ్మెల్యే గండ్ర**



భూపాలపల్లి జిల్లా 05 జూలై (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే 215 మందికి 67 లక్షల 95 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నెలలో 15 లేదా 20 తారీకు లో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. 18 నెల కాలంలో 19 సార్లు ఇప్పటివరకు 500 నుండి 700 చెక్కులు పంపిణీ చేశా అన్నారు. ఆరోగ్యశ్రీల కవర్ గాని వ్యాధులు లేక అత్యవసర ఆపరేషన్లకు ఏవైతే ఉన్నాయో వాటి కొరకు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో ఎస్టిమేషన్ ఏసి తీసుకొస్తే పదివేల నుండి 15 లక్షల వరకు సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందుతుందని అన్నారు. ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రిలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో నెలకు 30 నుండి 50 ఆడబిడ్డలు డెలివరీ అయ్యేవారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం నెలకు 700 నుంచి 800 వరకు డెలివరీలు అవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రిలో 220 మంది డాక్టర్లను అపాయింట్మెంట్ చేశామని ఓపి కూడా 800 నుండి 1000 మంది చేయించు కుంటున్నారని అన్నారు. ఈ నెలలో 3.1 0 కోట్లతో సిటీ స్కానింగ్ మిషన్ ప్రారంభించ కోరున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో మధు, సాంబమూర్తి, అప్పం కిషన్, కుర్మిళ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల కోసం 7 న కలెక్టరేట్ ముట్టడి





ఖమ్మం ఆర్ సి, ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలోని నూతన మున్సిపల్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ర్యాలీని నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. జూలై 5న మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, జూలై 6న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, జూలై 7న జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ధర్నాకుఎస్ఎఫ్ఐ పిలుపు ఇచ్చింది. ఈ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింపు ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నగర నాయకులు త్రినాథ్ ,మనోజ్, సతీష్, లోకేష్, ఉదయ్,మణికంత తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో వయోజన విద్య ఉల్లాస్ ఓపెన్ స్కూల్ లను నమోదును ఎక్కువగా పెంచాలని పరదేశించి డి ఈవో శ్రీనివాస్



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 5 : ULLAS (వయోజన విద్య) మరియు TOSS (ఓపెన్ స్కూల్) నమోదు పెంచాలి. –డిఈఓ ఈ.శ్రీనివాస్ రెడ్డి గారు సిద్దిపేట జిల్లా యందు వయోజనవిద్య (ఉల్లాస్)మరియు ఓపెన్ స్కూల్ SSC మరియుఇంటర్మీడియట్ (TOSS) నమోదు పెంచాలని డిఈఓ ఈ. శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు. ఈరోజు ఉల్లాస్ టాస్ రాష్ట్ర బృందం జిల్లాలో పర్యటించి వారితో సమావేశమైన సందర్భంగా మండల విద్యాధికారుల సమావేశంలో డిఈఓ గారు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన ప్రాస్పెక్టస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ గారు మాట్లాడుతూ జిల్లా యందు అర్హత కలిగిన DRDA మరియుప్రధానఉపాధ్యాయుల సహకారంతో ఉల్లాస్ మరియు టాస్ నమోదు టార్గెట్లను పూర్తి చేయాలని డిఈఓ గారు తెలిపారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు 11/7/2025 వరకు గడవు ఉన్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో వయోజన విద్య DD శ్రీ వెంకట్ రెడ్డి స్వామి గారు, AMO శ్రీ భాస్కర్ గారు, ACGE లక్ష్మయ్య గారు, రాష్ట్ర బృందం సభ్యులు శ్రీ విజయకృష్ణ గారు, శ్రీ శివకృష్ణ గారు ఖాదీర్ మరియు అన్ని మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు తదుపరి బృంద సభ్యుల DPO, DRDO, DWO మహిళా సమైఖ్య కార్యాలయము,కోటిలింగాలు మరియు SHG గ్రూప్ సభ్యులు పొన్నాల గారిని కలిసి అడ్మిషన్ల గడువు వివరించారు.

# సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పేడ్




**వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమావతి**

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి 05 జూలై : శనివారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు. ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే2025–26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో వీక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి. ఆయిల్ ఫైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు,ఇతరత్రావిషయాల గూర్చిచర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుంది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ,జూలై 05 (విజన్ ఆంధ్ర) : విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారులకు తెలిపారు. శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్, అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్ , వసీం ఇక్బాల్ ల బృందం రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో ఒక రోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయస్థాయిలో విపత్తుల నిర్వహణ అథారిటీ ఉన్నట్లుగానే జిల్లా స్థాయిలో జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేశామని,ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు .వివిధ సందర్భాలలో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేయడం జరిగిందని, ప్రత్యేకించి వడదెబ్బ ,వరదలు, తుఫానులు,ప్రమాదాలు, తదితర సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఇదివరకే సమావేశాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లా తుఫాను,వరదలు, తదితర ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఆయా సమయాల్లో ఎలా స్పందించాలో ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ మాట్లాడుతూ పోలీస్ తరఫున జిల్లాలో 12 వ పోలీస్ బెటాలియన్ ఉందని ,ఒక కంపెనీ దళాలు (సుమారు 80 నుండి 100 మంది) కి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021 లో ఆపదమిత్ర వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాలలో ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక విపత్తుల సమయంలో అవసరమైన రిసోర్సెస్ ఏర్పాటు చేస్తున్నామని, ఆపద మిత్రుల శిక్షణ, విపత్తుల్లో వారు తీసుకోబోయే చర్యలపై అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గం లో పలుసాంఘిక సంక్షేమ హాస్టల్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జూన్ 5: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల హుస్నాబాద్ పట్టణం లో తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఏం చేశారు ఎలా ఉంది పాఠశాల అని అడగగా భోజనం లో గుడ్డు రసం తో తిన్నామని బాగున్నాయని విద్యార్థులు తెలిపారు. గురుకులం కి తరుచు అర్ బి ఎస్ కే మెడికల్ టీం వచ్చి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని వీక్ గా ఉన్న పిల్లలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని ఆదేశించారు. కోహెడ మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు రిజిస్టర్ వెరిఫై చేశారు గురుకుల మైదానంలో మొక్కలు పెంచే ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలోని అవతారం గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు వంటగదిని పరిశీలించి డైట్ మేము పాటించాలని రుచికరమైన భోజనాన్ని మంచి చదువును అందించాలని ప్రిన్సిపల్ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గల అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు

# ఫిజియోథెరపీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ జూలై05:( విజన్ ఆంధ్ర) : ఫిజియోథెరపీ కోర్సు చేసిన వారికి గుడ్ న్యూస్. భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపీ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. నిజామాబాద్ జిల్లాలోని13 భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపీ పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో అశోక్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను జుల్కె 10లోపు జిల్లా కలెక్టరేట్‌లోని సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయం (రూమ్ నెంబర్ 117)లో అందజేయాలని సూచించారు. కాగా.. భవిత కేంద్రాల్లో ఉండే చిన్నారుల కోసం ఫిజియోథెరపిస్టులు పనిచేయాల్సి ఉంటుంది. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ ఫిజియోథెరపిస్టులు సేవలందించాలి.

## ఆడెపు మహేందర్ కు ఘన నివాళి

### దశదినకర్మకు హాజరైన పాత్రికేయులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 5 ( విజన్ ఆంధ్ర ) : దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, పాత్రికేయులు గోకారపు శ్యాం, సిరిమల్లె సదానందం, సంపతి ప్రభాకర్, శనిగరపు శోభన్ బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పిన్న శివకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు మెరుగైన సేవలందిస్తుంది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర)జూలై 05:అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి మెరుగైన సేవలు అందిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ రాము భుజం నొప్పులకు సంబంధించిన అనారోగ్యానికి చికిత్స నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేశారు. మంజూరైన లక్ష రూపాయల అనుమతి పత్రాన్ని భార్య లక్ష్మికి శనివారం కార్యాలయంలో అందజేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని అన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా విజయ్ కుమార్



మంచిర్యాల ప్రతినిధి జులై 05,(విజన్ఆంధ్ర):

మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కలగూర విజయ్ కుమార్ పదోన్నతి పై ఆదిలాబాద్ పురపాలక సంఘం కార్యాలయ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా బదిలీ పై వచ్చిన విజయ్ కుమార్ ను పురపాలక సంఘం అధికారులు,సిబ్బంది పుష్ప గుచ్చం అందించి స్వగతం పలికారు. అనంతరం విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజార్సి, మున్సిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు ని కలిసి పుష్ప గుచ్చం అందించారు.

## జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశాలు



ములుగు జూలై 05 (విజన్ఆంధ్రప్రతినిధి): శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్లో ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తో కలిసి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ మే 1, 2014 నుండి జూలై 31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులు అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4వ తరగతులు చదివి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూలై 29వ తేదీలోగా ఆన్‌లైన్‌లో www.navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు హెల్ప్ లైన్ 9110782213, 7993263431 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వ దిన ఏర్పాట్లు

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): నేడు కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథ క్షేత్రంలో తొలిఏకాదశి ( శయన ఏకాదశి ) వేడుకలు ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం

ఖమ్మం రంగనాయకుల గుట్ట స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాధస్వామి వారి దేవస్థానము లో ఆదివారం తొలిఏకాదశి ( శయన ఏకాదశి ) సందర్భంగా తెల్లవారుజామున 5.30 గం.లకు ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం , అనంతరం సువర్ణపుష్పార్చన , ఉదయం 9-30 గం.లకు "సుదర్శన హోమము", మధ్యాహ్నం 12-00 గం.లకు మహా పూర్ణాహుతి జరుగును అని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగనాథస్వామి వారిని దర్శించుకొని స్వామి వారి అనుగ్రహం పొందగలరని ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు కోరారు .

# బీసీల హక్కుల కోసం పోరాటం.. : నరాల సుధాకర్



నిజామాబాద్ జూలై05:( విజన్ ఆంధ్ర): బీసీల హక్కుల కోసం మున్ముందు పోరాటాలు ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సంఘం నగర అధ్యక్షుడిగా కొట్టూరు చంద్రకాంత్ మేరును నియమించారు. అనంతరం ఆయనను సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నరాల సుధాకర్ మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆర్థికంగా బీసీలు బలపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర నూతన అధ్యక్షుడిగా నియమితులైన చంద్రకాంత్ మేరు నగరంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సంఘం తరపున బీసీల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. సమావేశంలో సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం గంగ కిషన్ మేరు, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కరిపె రవిందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, అజయ్, చంద్రమోహన్, విజయ్, సాయి బసవ, చంద్రకాంత్, విజయ, సదానంద్, హన్మంత్ రావు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళల శ్రమను గుర్తించని ప్రభుత్వాలను నిలదీయాలి : మాచర్ల భారతి




ఖమ్మం ఆర్సి ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): మహిళల శ్రమను గుర్తించని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మహిళా లోకం నిలదీయాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. స్థానిక బుడిగం కృష్ణమూర్తి భవన లో ఐద్వా త్రీ టౌన్ కమిటీ సమావేశం బండారు సునీత అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల భారతి గారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ విధానాలు కార్మికులకు వ్యతిరేకంగా మహిళలకు అన్యాయంగా మారుతున్నాయన్నారు రోజురోజుకీ ప్రైవేటీకరణ పెరుగుతుందని గుడ్డిగా పని చేయించిన కనీసం వేతనం ఇవ్వడం లేదని ఆరోపించారు మహిళల శ్రమను గుర్తించని ఈ వ్యవస్థను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు ఆరోగ్య హక్కు విద్య హక్కు బాధ్యత వంటివన్నీ మహిళలకు లభించాలంటే మనం పోరాడిల్సిందేనని పిలుపునిచ్చారు దేశవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు మహిళలపై జరిగే దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫ్లమైనాయని విమర్శించారు ఉద్యోగాలు తగ్గుతుంటే ధరలు పెరుగుతున్నాయి అన్నారు మహిళలకు కార్మికులకు హక్కుల పరిరక్షణ కోసం గౌరవంతమైన జీవితం కోసం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మె ఈ పోరాటానికి ఒక మైలురాయి అవుతుందన్నారు మహిళలు అందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పత్తిపాక నాగ సులోచన బి పద్మ, పి సైదమ్మ, లక్ష్మి, సులోచన, యర్రా నాగమణి, బి ఉమా తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల మనోవేదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లా: మధుయాష్కీ గౌడ్

### - త్వరలోనే సానుకూల నిర్ణయాలు వస్తాయి



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర ) జూలై 05:కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని, శుక్రవారం గాంధీభవన్లో జరిగిన పీఏసీ సమావేశంలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చే విషయాన్ని జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి తదితర పెద్దలకు వివరించినట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. హయత్ నగర్ టీ- నగర్ కాలనీలో ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామ, వార్డు, డివిజన్ స్థాయి కార్యకర్తలతో సమ్మేళనం (సామాజిక న్యాయ సమరభేరి సభ) కు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే ఐక్యమత్యంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచినా కార్యకర్తలకు పదవుల కేటాయింపులు ఆలస్యంపై కార్యకర్తల మనోవేదనను పీఏసీ సమావేశంలో అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్లు,త్వరలోనే సానుకూల నిర్ణయాలు వస్తాయని,కార్యకర్తలకు గుర్తింపు, వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను కూడా తొలగింపచేసే విషయం పైన చర్చించినట్లు పేర్కొన్నారు..

# కేంద్ర రాష్ట్ర పథకాల రుణాల మంజూరిపై దృష్టి పెట్టాలి

## - వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 05 (విజన్ఆంధ్ర) : మహిళలు, రైతు రుణాలు రాష్ట్ర, కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ అన్నారు. యువత, స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాలపై వారికి అవగాహన కల్పించి అన్ని రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లాఅదనపు కలెక్టర్ బ్యాంక్ అధికారులకు సూచించారు. శనివారంవీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు.సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని, రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత, వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకర్లదే నని అన్నారు. ఈ సంవత్సరానికి గాను 8,527 .05 కోట్లు నిర్ధారించబడినదని తెలిపారు. అందులో 7,432.53 కోట్లు ప్రాధాన్యత రంగాలకు, 5,633.07 కోట్లు వ్యవసాయ రంగానికి నిర్ధారించబడినదని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని అదనపు కలెక్టర్ స్పష్టంచేశారు. బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని, పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. బ్యాంకులకు నిర్ధారించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేసేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (PLP) 2025-26 వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి,ఆర్‌బీఐ తా నియా, నాబార్డ్ మేనేజర్ హర్ష,జిల్లా పరిశ్రమల అధికారి మహేశ్వర్, ఎస్సి కార్పొరేషన్ బాబు మోజెస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, బ్యాంకు అధికారులు, పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల పట్ల పాలకుల వివక్ష కర్ణకుమార్




ఖమ్మం ఆర్ సి ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ ఆరోపించారు. కలిసి రాని కాలం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ సమావేశం శనివారం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కర్ణకుమార్ మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని అందుకే వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివేస్తుందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వారి కోసం రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పోడుస్తుందని కర్ణకుమార్ ఆరోపించారు. పని దినాలు తగ్గించడంతో పాటు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి భవిష్యత్తులో ఈ పథకాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ పథకాన్ని కొనసాగిస్తూ నిధుల కేటాయింపు పెంచి రోజు రూ. 800 కూలీ గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని -నిలబెట్టుకోవాలని కర్ణకుమార్ కోరారు. ఆరు హామీల అమలు చేయడంతో పాటు రైతు భరోసా రీతిలో ఇందిరమ్మ భరోసా క్రింద ప్రతి కుటుంబానికి రూ. 12వేలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో పగిడిపల్లి ఏసు, పిట్టల రాంబాబు, -మేళ్లచెరువు వీరబాబు, బత్తిని సీతారాములు, బానోత్ చీనా, గోగుల ఆది, అయోధ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ రోబోట్ ప్రారంభం



ఖమ్మం ఆర్సి జూలై 5 (విజన్ ఆంధ్ర): ఖమ్మం పట్టణం సర్దార్ పటేల్ స్టేడియం నందు టేబుల్ టెన్నిస్ ఆధునిక రోబోట్ ప్రారంభం టేబుల్ టెన్నిస్ ప్రాంగణము నందు ఈరోజు అధునాతన రోబోట్ ను జిల్లా యువజన క్రీడ అధికారి తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు బాలసాని విజయ్ దాతలు పర్స ప్రసాద్ పర్స శశికళలు జిల్లా క్రీడా అధికారికి అందజేశారు ఈ అదునాతన పరికరం ద్వారా టేబుల్ టెన్నిస్ క్రీడకు ఉన్నత భవిష్యత్తు గల క్రీడాకారులు తయారు చేయవచ్చునని ఇలాంటి పరికరాన్ని తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ఖమ్మం సర్దార్ పటేల్ నందు ఆవిష్కరించడం ఆనందంగా ఉందని జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి దాతలు పర్సా ఆదిత్య, వోలెటీ శ్రీరామ్ అంకితలను అభినందించారు .కోచ్ సాంబమూర్తి మాట్లాడుతూ ఈ పరికరం దాదాపు లక్ష రూపాయల విలువగల ఈ పరికరం ద్వారా క్రీడాకారులు ఒక నిమిషానికి 120 బాల్స్ ఆడే సామర్థ్యం గలదని దీని ద్వారా అడ్వాన్స్ స్కిల్స్ నేర్చుకోవచ్చుని ఈ పరికరం తెలంగాణ రాష్ట్రంలో మన సర్దార్ పటేల్ స్టేడియంలో మాత్రమే ఆవిష్కరించడం జరిగిందని దీనిని సద్వినియోగపరచుకొని ఉన్నత క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ఈ పరికరాన్ని అందించిన పర్స ఆదిత్య, ఓలేటి శ్రీరామ అంకితలకు అభినందనలు తెలిపారు

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఎన్నికల సంఘం నియమాల ప్రకారం జిల్లా సముదాయంలో ఉన్న ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను, సీసీ కెమెరాల పని తీరు పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, సూపరింటెండెంట్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): గురుకుల పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తాలో గల గురుకుల బాలుర పాఠశాల/కళాశాల( దామరగిద్ద)ను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు.పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, అవసరమైన సౌకర్యాల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు.అవసరమైన వసతి,సౌకర్యాల గురించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్లోబల్ విజన్ ప్రచారాన్ని ఆవిష్కరించిన సేవ్ ఎర్త్ మిషన్




హైదరాబాద్, జులై 05 (విజన్ ఆంధ్ర) : ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ ఉద్యమం సేవ్ ఎర్త్ మిషన్ తన గ్లోబల్ విజన్ ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా అధ్యక్షుడు సందీప్ చౌదరి శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవహారాల అంతర్జాతీయ సలహాదారు డా.అజయ్ దేశాయ్ తో కలసి ఆయన మాట్లాడుతూ ఈ బహుళ దేశాల ప్రచారం లక్షలాది మందిని చెట్లను నాటడం, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడం, నికర సున్నా భవిష్యత్తును నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ గా సంపత్ కుమార్



మంచిర్యాల ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కస్తూరి సంపత్ కుమార్ మంచిర్యాల నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్,డిఈ మసూద్ అలీ,మేనేజర్ కరుణాకర్,సిబ్బంది తిరుపతి,సాయి కిరణ్,శ్రీకాంత్,శంకర్ పుష్ప గుచ్చం అందజేసి, శాలువతో సత్కరించారు. ఇక్కడ పనిచేస్తున్న తౌటం శివాజి 15 రోజులు సెలవు పై వెళ్లారు. గత రెండు రోజుల క్రితం అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రాజ మనోహర్ ఇంచార్జీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల కే విధుల నుంచి తప్పించడంపై కార్యాలయం లో చర్చనీయాంశంగా మారింది.

## రేపటి తొలి ఏకాదశి పండుగకు ముస్తాబైన జిల్లా దేవాలయాలు....

### ఆషాడ మాసం తొలి ఏకాదశి సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ప్రముఖ దేవాలయాలను కడా



పువ్వులతో ముస్తాబవుతున్నాయి. రేపు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ దేవాలయం దేవరకోట దేవాలయంలో భక్తుల దర్శనానికి అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఓం నమో వెంకటేశాయ రేపు అనగా ఆదివారము తొలి ఏకాదశి సందర్భంగా మన దేవరకోట దేవస్థానం లో ప్రత్యేక పూజలు జరుపబడును అలాగే సాయంత్రం 6:30 నుండి 7 గంటల 30 నిమిషాల వరకు విష్ణు సహస్రనామాలు మరియు గోవింద నామాలు మరియు లలిత సహస్రనామాలు చదివి స్వామివారి కృపకు పాత్రు లైతారని తెలుపుచున్నాము ఓం నమో వెంకటేశాయ. అంతేకాకుండా పర్వదినాలలో కూడా ఈ దేవాలయంలో పల్లకి ఉత్సవాలు లలితా సహస్రనామాల పారాయణం మరి అంతే కకుండా ప్రతి శనివారం కూడా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు కాబట్టి భక్తులు దేవరకోట దేవాలయానికి వచ్చి వెంకటేశ్వర స్వామి కుప్పకు పాత్రులు కావాలని కోరారు.

# విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత : జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్

నల్గొండ జులై 05(విజన్ ఆంధ్ర) విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత అని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద ఏర్పాటైన ఆపదమిత్ర వాలంటీర్లు, జిల్లా అధికారులతో చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వరదలు, తుఫాన్లు, భూకంపాలు, ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించినప్పుడు జాతీయ విపత్తు నిర్వహణ బృందం, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు అక్కడికి చేరుకునే లేపే సహాయకరంగా ఉండేందుకుగాను అన్ని జిల్లాలలో ఆపద మిత్రుల ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో ఆపద మిత్రుల నియామకం, శిక్షణ కార్యక్రమాలు,చేపట్టిన వివిధ రకాల అవగాహన కార్యక్రమాలపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ బృందానికి వివరించారు. అనంతరం నావల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆపదమిత్రలు ప్రత్యేకంగా వారి గ్రామాల్లోనే కాకుండా దగ్గర్లోని గ్రామాల్లో సైతం విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మరోసారి జిల్లాలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణలో తనను తాను కాపాడుకుంటూనే ప్రజల ప్రాణాలు ఎలా కాపాడాలో నేర్చుకోవాలని, ఈ విషయాలను వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. విపత్తుల నిర్వహణలో ఆయా ప్రభుత్వ శాఖల బాధ్యతలపై ఆయన మాట్లాడుతూ... ప్రతి శాఖ విపత్తుల నిర్వహణకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, నల్గొండ జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను ఈ నెలాఖరు




లోగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఆమోదం పొందాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, అగ్నిమాపక, పోలీస్, తదితర శాఖలు వారి శాఖలకు సంబంధించి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారి వారి శాఖల భాగస్వాముల కు అవగాహన కల్పించాలని చెప్పారు. దేశవ్యాప్తంగా మొత్తం 750 జిల్లాలకు గాను, 700 జిల్లాలలో విపత్తు నిర్వహణ ప్రణాళికలు ఉన్నాయని, తక్కిన జిల్లాలు ఈనెలాఖరులోపు విపత్తు నిర్వహణ ప్రణాళికలు సమర్పించాల్సి ఉందని తెలిపారు. అంతేకాక విపత్తుల నిర్వహణకు సంబంధించి ఆపద మిత్రుల వివరాలన్నింటిని ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వాటికి సంబంధించిన నియమాలను రూపొందించాలని చెప్పారు. ఆపద మిత్రులకు సంబంధించిన స్కిల్ మ్యాపింగ్ తయారు చేయాలని ,జిల్లా స్థాయిలో జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా అత్యవసర ఆపరేషన్ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి గౌతం మాట్లాడుతూ ప్రత్యేకించి విపత్తు నిర్వహణకై జిల్లా స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఆపదమిత్ర కార్యకలాపాలను, విపత్తు నిర్వహణపై ఆయా శాఖల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ,రాష్ట్రస్థాయిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ముఖ్యమైన జిల్లా అధికారులతో టెలిఫోన్ డైరెక్టరీని రూపొందిస్తున్నందున వివరాలను వెంటనే పంపించాలని, పాఠశాలలు, ఆసుపత్రుల భద్రతకు సంబంధించిన పాలసీలను ఆయా శాఖలు తప్పనిసరిగా అనుసరించాలని, త్వరలోనే నల్గొండ జిల్లాలో విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఆపదమిత్ర లు బాగా పనిచేస్తున్నారని ,వారికి మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చామని,విపత్తుల సమయంలో ఆపద మిత్రల సహకారం ఎంతో గొప్పదని ,జిల్లాకు సంబంధించిన విపత్తు నిర్వహణ ప్రణాళికను రెండు, మూడు వారాల్లో సమర్పిస్తామని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఉందని తెలిపారు . ఈ సమావేశంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదేశ్ కుమార్ ,ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఆపదమిత్ర వాలంటీర్లు, తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం




ఖమ్మం, ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెల్లపోసుకుంటే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోటి ఆశలతో ప్రజావాణి కి వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆయా విభాగాల అధికారులు అంతగా చొరవ చూపడం లేదు. ఫలితంగా బాధితుల బాధలు తీర్చే నాధుడే కరువయ్యాడు. ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన పడిశాల మధుసూదన్ రావు 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశాడు. నేటి వరకు దానికి సంబంధించిన బిల్లు విడుదల కాలేదు. ఇదేమిటని ఆరా తీసేందుకు పలుమార్లు సంబంధిత కార్యాలయానికి మధుసూదన్ రావు వెళ్లగా అధికారుల నుండి సరైన సమాధానం రాలేదు. దీంతో విసిగి వేసారిన బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని అడిగాడు. అయినప్పటికీ అధికారులు సరియైన సమాచారం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. దీనిపై మరింత సమగ్రంగా లోతుగా వివరాలు సేకరించగా అసలు ఆ వర్కు ఇంకా స్టార్ట్ చేయని జాబితాలో అధికారులు చేర్చారు. ఇది పంచాయతీరాజ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. పని పూర్తి చేసి మూడేళ్లు గడిచినప్పటికీ అసలు పని స్టార్ట్ కాలేదు అని చూపించడం, ఇదేమని ప్రశ్నించిన బాధితుడిని పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని బాధితులు పేర్కొన్నాడు. దీంతో మరింత మనోవేదనకు గురైన మధుసూదన్ రావు 2025 మార్చి నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ మధుసూదన్ రావుకు న్యాయం జరగలేదు. స్వయంగా జిల్లా ప్రజావాణిలోనే ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి బాధితుడు చేరుకున్నాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిగతులు తెలుసుకొని మధుసూదన్ రావు లాంటి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని పూర్తయినప్పటికీ అసలు పనే ప్రారంభించలేదని జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా




వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నిజాయితీ, నిబద్ధతగల సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ ప్రభాకర్ రావు

### ప్రభుత్వం కావాలనే తప్పుడు ఆరోపణలు

### వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 5 ( విజన్ ఆంధ్ర ): నిజాయితీ, నిబద్ధతగల సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ ప్రభాకర్ రావు అని వెలమ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన తాటిపర్తి ప్రభాకర్‌రావు 1987లో డీఎస్పీగా పోలీస్శాఖలో చేరి అంచెలంచెలుగా ఎదిగి ఐపీఎస్గా ఎదిగి పూర్తికాలం ఇంటలిజెన్స్??లో ఉద్యోగం చేశారని, కేంద్ర ప్రభుత్వం ప్రభాకర్‌రావును కేంద్ర సర్వీస్లకు కోరినా తన అనారోగ్యం కారణంగా వెల్లకుండా రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్లో మూడుసార్లు రాష్ట్రపతి అవార్డులు అందుకున్న గొప్ప అధికారి అని గుర్తుచేశారు. ఒక నిబద్ధతగతల సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ విచారణ పేరిట ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. విధుల్లో భాగంగా ప్రభాకర్‌రావు పై అధికారులు ఆదేశించిన పనిని మాత్రమే నిర్వర్తించారని, ఇంటలిజెన్స్




చీఫ్‌గా ప్రభాకర్‌రావు 9 నెలలు మాత్రమే పనిచేశారని, వామపక్ష తీవ్రవాదులపై నిఘామత్రమే, ఇంటలిజెన్స్?? చీఫ్‌గా నవీన్‌చంద్, అనిల్‌కుమార్ పనిచేశారన్నారు. ఎందరో ముఖ్యమంత్రుల వద్ద ఐపీఎస్ల వద్ద పనిచేసి వారి మన్నలను పొందారని, ఒక సిన్సియర్, సీనియర్ ఐపీఎస్ అధికారి 38 సంవత్సరాలుగా గొప్ప సర్వీస్ చేసిన వ్యక్తిని వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సభ్యులు టి.అమృతరావు, గండ్ర గోపాల్‌రావు, బి.పాపారావు, టి.రఘునాథ్‌రావు, టి.సత్యనారాయణరావు, ఎల్.పాపారావు, సీహెచ్.జయశ్రీ, జి.ప్రభాకర్‌రావు, జి.జితేందర్‌రావు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుంది

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతికి సంబంధించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల



నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక పొందడానికి అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించే విషయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మైనింగ్ శాఖ సూచించారు. సమావేశంలో హౌసింగ్ అధికారులు విఠోబా, ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) పాత్ర ఎంతో కీలకం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- బిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బీఎల్వో) పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓలం దరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓలకు జులై 3వ తేదీ నుండి జులై 10వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బిఎల్ఓ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బీఎల్)వో పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క బిఎల్ఓ తమ వద్ద ఎలకక్టరల్ రోల్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బిఎల్వో తమ పరిధిలోని కోట్లలో



డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉంటే తొలగించాలని, అదేవిధంగా కొత్త ఓటర్లను ఫామ్ 6 ద్వారా ఎన్రోల్ చేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు చనిపోతే వారి ఓట్లను కూడా గుర్తించి తొలగించాలని సూచించారు. ఎవరైనా ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకుంటే, వారికి గతంలో ఎక్కడైనా ఓటు ఉంటే ఫాం 6 అనుమతించవద్దని చెప్పారు. ఓటర్ అప్లికేషన్లను స్వతహాగా ఆన్లైన్ చేసే ప్రక్రియను బిఎల్వోలు నేర్చుకోవాలన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ బిఎల్ఓ లకు వివరించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, శిక్షణ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆర్టిస్ట్రీ షో' బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 5 (విజన్ఆంధ్ర): వరంగల్: మలబార్ గోల్డ్ డైమండ్స్ వరంగల్ షోరూంలో ప్రవేశపెడుతుంది.'ఆర్టిస్ట్రీ షో' బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ, ఈ షో యొక్క సందేశం "ఆర్ట్ ఇన్ ఎవరీ జ్యువలరీ" ని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. గారిచే, వినియోగదారులు, ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం 'మైన్' ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహు మరియు పార్టీ సంబరాల కోసం, 'ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, 'ప్రెష్యా' జాతిరత్నాభరణాల సముదాయం, 'ఎత్నిక్స్' హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, జోల్ అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, 'డివైన్' భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం 'స్టార్లెట్' పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ & డైమండ్స్ హిమాయత్‌నగర్‌లో 05 జూలై నుండి 13 జూలై 2025 వరకు నిర్వహించబడుతుంది. ఈ "ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందండి మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,



ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, మారు శాతం బి.ఐ. ఎస్ హాల్ మార్కుతో ధ్రువీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

**మలబార్ గోల్డ్ & డైమండ్స్ గురించి**: విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్, భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, నేడు 400కి పైగా షోరూములు, 14 హోల్ సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# గురుకుల కళాశాలల్లో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం జిల్లా కేంద్రంలోని గురుకుల కళాశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా ,మౌలిక సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టారు. అప్పన్న పల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ను,పిల్లల మర్రి లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను సందర్శించి తరగతుల గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును,మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, టాయిలెట్లు తదితర వసతుల పై . ఆరా తీశారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖ లో హాస్టల్ రూం లలో డార్మెటరీ కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని, డోర్ లు,కిటికీలు రిపేర్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులకు సరి పడా డబుల్ కాట్ బెడ్ లు, లేవని ప్రిన్సిపాల్ తెలిపారు. బాత్రూంలలో గాలి వెళ్లేందుకు ఎగ్జాస్ట్ ప్యాన్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. కిచెన్ రూం పరిశీలించారు. కూరగాయలు తాజాగా తీసుకొని వండించాలని సూచించారు. పిల్లల మర్రి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ తనిఖీల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, కలశాలల ప్రిన్సిపాల్ లు ఉన్నారు.

## ట్రిపుల్ ఐటికి 12 మంది విద్యార్థులు ఎంపిక

జన్నారం, జులై 05 (విజన్ ఆంధ్ర) : ట్రిపుల్ ఐటికి పలు ప్రభుత్వ పాఠశాలల నుండి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని మండల విద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. బాసరలో ఉన్న ట్రిపుల్ ఐ టికీ జన్నారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల నుండి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని శనివారం రోజున ఎంఈఓ విజన్‌కుమార్ తెలిపారు.మండల కేంద్రంలోని బాలికల పాఠశాల నుండి జే. శ్రీనిధి, మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి రాథోడ్ యోగేశ్వర్, ఎల్గుల నరేందర్, కొత్త అనిల్, ముగ్గు హారిక, కామెర హారిక,పెరుగు అక్షరలు అదేవిధంగా చింతగూడ పాఠశాల నుండి జాదవ్ గంగభవాని ,లక్ష్ వత్ దీపిక కలమదుగు పాఠశాల నుండి షైక్ అశ్వక్, అనుమండ్ల సాయి శ్రీకర్ లు ఎంపికయ్యా రని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఎంఈఓతో పాటు ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో జరుపుకోవాలి



జన్నారం, జులై 05 (విజన్ ఆంధ్ర) : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘ నంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు చెన్నూర్ సమ్మయ్య, జన్నారం మండల అ ధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ కోరారు. శనివారం రోజున మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మే రకు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన మండలం లోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ది నోత్సవ వేడుకలను నిర్వహించి జెండాను ఆవిష్క రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జంగం రవి, దుమ్మల రమేష్, దుమ్మల ఎల్లయ్య, ముల్కలా రమేష్, దుమ్మల ప్రవీణ్, మామిడిపల్లి రాహుల్, ఈర్ల గంగన్న, సిపెల్లి రాజన్న, ముదుగు శ్యామ్ సుందర్, పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కట్కూరి మనోజ్ కుమార్



ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):శనివారం కట్కూరి (బచ్చుపల్లి) మనోజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం ఒడిశా కాలనీ లో ఉన్నటువంటి అంగన్వడి లో 25 మంది పిల్లలకు పలకలు,బుక్స్, పెన్సిల్స్,కంపాక్స్,చాక్ మార్స్, రబ్బర్స్,బలపాలు,చాక్లెట్స్,బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవసలహాదారులు మునిగాల వెంకటేశ్వర్లు, టీచ్చర్ రజిత ట్రస్ట్ సభ్యులు నగేష్,తేజ,సమ్మరావు,ఇంత్యాజ్, పాల్గున్నారు. మనోజ్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు ట్రస్ట్ తరుపున తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి నరేష్ , రాకేష్ లు మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు మా ఈ జ్వాలా ట్రస్ట్ కి సహకరించినచో ఇలాంటి బీదవారికి మీ పేరు మీద ఎన్నో కారిక్రమాలు చేపడతామని పత్రిక ప్రకటన ధ్వారా తెలియజేశారు .

## చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ను ప్రారంభం..

### బిఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్....




కుత్బుల్లాపూర్, జులై 5 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం ఆయన 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్, ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారత దేశ వికాసం జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుంది

## - నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి న్యూఢిల్లీ అరవింద్ కుమార్

వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): భారత దేశ వికాసం అనేది జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుందని నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి న్యూఢిల్లీ అరవింద్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రజలకు తాగు, సాగు నీరు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అందుతుంది, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా వున్నాయి అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యూఢిల్లీ నుండి కేంద్ర కమిటీ శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా కమిటీ బృందాలను ఏర్పాటు చేసి దేశంలోని ఆయా రాష్ట్రాల్లో పర్యటించి జల్ జీవన్ మిషన్ అభియాన్ ఏ విధంగా అమలవుతుంది అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక నివేదికను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాలలో 28వ బృందం శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. ఈ బృందానికి నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ నాయకత్వం వహించగా డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ వాటర్ కమిషన్ అరుణ్ కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి. యాదయ్య సహాయకులుగా ఉన్నారు. కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ లో స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు



అందిస్తున్న తాగు నీరు విధానం, అవాంతరాలను అధిగమించేందుకు చేపట్టిన చర్యల పై ప్రొజెక్టర్ ద్వారా, నివేదిక రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2047 లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో వికసిత దేశంగా చూసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయి అనే విషయాలను తెలుసుకొని నివేదిక ఇచ్చేందుకు వనపర్తి జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు పర్యటించనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అచ్యుతాపుర్, ఖాసిం నగర్, కానాయపల్లి మంచినీటి శుద్ధి కేంద్రం, రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 2 వ కెనాల్ ను సందర్శించి జిల్లా ప్రజలకు తాగు నీరు ఎలా ఇస్తున్నారు, నాణ్యత ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, సమస్యలు వస్తే ఏ విధంగా అధిగమిస్తున్నారు అనే విషయాలను తెలుసుకోడానికి రావడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఇంటింటికి శుద్ధమైన తాగు నీరు ఇవ్వడం జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడుసార్లు శుభ్రం చేసేవిధంగా అక్కడే రిజిస్టరు పెట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి అత్యధికంగా సాగు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల చెరువులు కుంటలు నింపుకోవడమే కాకుండా పై నుంచి వచ్చే నదీ ప్రవాహం వల్ల రిజర్వాయర్లు, చెరువులు నింపుకోవడం జరుగుతోందన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు వాటర్ కన్సర్వేషన్, వాటర్ షెడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేసవి కాలంలో కొంత నీటి సమస్య ఏర్పడితే పరిష్కరించేందుకు బోరు బావులు సిద్ధంగా ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఎస్. ఐ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం

## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

### సిపిని కలిసిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జర్నలిస్టుల బృందం




మేడిపల్లి/ఉప్పల్ ,జూలై 05(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నిత్యం సమాచార సేకరణతో వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శనివారం ఉప్పల్ ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజ్గిరి జోన్ డీసీపీ పద్మజా రెడ్డిను కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన ప్రజాభితాను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఆయన ఆయన కోరారు. డిసిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యుడు కే చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కిషోర్, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కెలాప్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి రైతు సంఘం

## మండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్



ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలం జంగాలపల్లి లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ బాబు ను రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు . ఈ సందర్భంగా రైతు సంఘం ములుగు మండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ స్కెలాప్ ప్రకారం రైతు లకు రుణాలు ఇవ్వాలని, ఈ బ్యాంక్ పరిధిలో 7 గ్రామ పంచాయతీ ల పరిధిలో ని రైతులు ఈ బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుంటున్నారని, అందరికి పట్టాలు లెనందున పహాణి నకల్ ద్వారా గతం లో ఇచ్చిన విదంగా రైతు లందరికి పంట రుణాలు యధావిధిగా ఇవ్వాలని కోరారు.మేనేజర్ సానుకూలంగా స్పందించి రైతు లకు నిరంతరం సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుట్ట మీది ముసలయ్య ఆలయా ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు,అల్లెం కృష్ణ మూర్తి,ఈక శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### జగన్నాథ స్వామి రథయాత్ర ముగింపులో పాల్గొన్న అంజయ్య యాదవ్





రంగారెడ్డిబ్యూరో, జూలై 05(విజన్ ఆంధ్ర): పూరి జగన్నాథ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. శనివారం షాద్ నగర్ పట్టణంలో కొనసాగిన పూరి జగన్నాథ స్వామి యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వామివారిని పూజించిన, రథయాత్రలో పాల్గొన్న సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ప్రతి హిందువు స్వామివారిని కొలుస్తూ తమ మొక్కులను తీర్చుకుంటారని, ప్రతి ఏటా పూరిలో నిర్వహించే స్వామివారి రథయాత్రలో లక్షలాదిమంది భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని, ఈ సంస్కృతి మన హిందూ సంప్రదాయానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. స్వామి వారి కృప దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్రాం రెడ్డి, భిక్షపతి, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, జిల్లేడు వెంకటేష్, కొండి యాదయ్య, పిన్నమోని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకే చందంపేట ఎంఈఓ బాధ్యతలు అప్పగించాలి:

## కేతావత్ బాబురాం నాయక్ డిమాండ్



నల్గొండ, జూలై 5(విజన్ ఆంధ్ర): దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలంలో విద్యా పరిరక్షణ, సమర్థవంతమైన నిర్వహణ కోసం తక్షణమే సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ (మండల విద్యాశాఖాధికారి) బాధ్యతలు అప్పగించాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యార్థుల రాజకీయ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురాం నాయక్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 1996 డీఎస్సీ (డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ) ద్వారా నియమితులై, 25 సంవత్సరాలకుపైగా అనుభవంతో ప్రస్తుతం పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులు చందంపేట మండలంలో ఉన్నారని గుర్తు చేశారు. వీరికి ఎంఈఓ బాధ్యతలు అప్పగిస్తే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఎఫ్.ఏ.సీ. (ఫ్యాకల్టీ ఇన్–ఛార్జ్) విధానాన్ని అనుసరించి బాధ్యతలు అప్పగించడం వల్ల పలు ఘటనల్లో ఉపాధ్యాయులు స్కూల్‌కు హాజరు కాకుండా జీతాలు తీసుకోవడం, ఆ తర్వాత సస్పెండ్ అవ్వడం వంటి పరిస్థితులు తలెత్తాయని బాబురాం నాయక్ పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు హాని చెందిందని, ఈ తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలంటే, తక్షణమే ఎఫ్.ఏ.సీ. విధానాన్ని విరమించి, సీనియర్ ప్రధానోపాధ్యాయులకు నియమించిన విధంగానే బాధ్యతలు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.చందంపేట మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లి వంటి మారుమూల గ్రామాల్లోని పాఠశాలలు 60 నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉ న్నాయని, ఈ పాఠశాలలకు సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం సీనియర్ ఉపాధ్యాయులే అనువైన వ్యక్తులని ఆయన అన్నారు. వారు బాధ్యతలు చేపట్టినచో మూతబడ్డ పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని, విద్యార్థులకు సరైన విద్యా అవకాశాలు కలుగుతాయని బాబురాం నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్యాభివృద్ధికి నూతన దిశగా చర్యలు తీసుకుంటుండగా, ఆయన సంకల్పాన్ని నిలబెట్టేందుకు స్థానిక స్థాయిలోనూ విద్యలో శుద్ధి, పారదర్శకత అవసరమని ఆయన నొక్కి చెప్పారు. విద్యా శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చందంపేట మండల ఎంఈఓ బాధ్యతలు సీనియర్లకు అప్పగించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తమ గిరిజన సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు కేతావత్ బాబురాం నాయక్ తెలిపారు.

# మైనర్ బాల బాలికలు మోటార్ వెహికల్స్ నడపడం చట్టరీత్యా నేరం

### అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ / న్యాయవాది ఏం రఘు




వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మోటార్ వెహికల్ యాక్సిడెంట్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్/న్యాయవాది ఎం రఘు అన్నారు ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది అని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, ఆదేశాలనుసారం శనివారం వనపర్తి జిల్లా,కేంద్రంలో మాస్టర్ మైండ్ విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ అదేవిధంగా బాల్యవివాహాల చట్టం, సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా యెల్లో కలర్ డే



ఖమ్మం ఆర్సి, ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర): స్థానిక మామిళ్ళగూడెం లో గల శ్రీచైతన్య పాఠశాలలో, నేడు ఘనంగా యెల్లో కలర్ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థులతో యెల్లో కలర్ డే ఉత్సాహంగా నిర్వహించారు. పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన పిల్లలు, తరగతి గదులను పసుపు రంగు వస్తువులతో అలంకరించారు. పసుపు రంగు గుర్తింపు, పాటలు, కథలు, కలరింగ్ వర్క్‌షీట్లు లాంటి కార్యక్రమాల్లో పిల్లలు చురుకుగా పాల్గొన్నారు. రంగుల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి గీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



ముధోల్ జులై 5( విజన్ ఆంధ్ర) పేదింటి ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఉన్నదని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ మండలాల లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ముధోల్ తహసీల్దార్ శ్రీ లత,బిజెపి ముధోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న,ఆత్మ చెర్మన్ నర్సారెడ్డి, బి జే వై ఎం అధ్యక్షులు సూర్య వంశీ శ్రీధర్ పటేల్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ,మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, రాంచందర్, నాయకులు తాటీవార్ రమేష్,మోహన్ యాదవ్, సంతోష్, జీవన్, బట్టినోళ్ల సాయి, సప్పటోళ్ల పోతన్న,చిన్నారెడ్డి, నిమ్మ పోతన్న, దాతత్రి,శ్రీకాంత్,శంకర్,ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, అధికారులు, నాయకులు లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మారిన మార్కెట్ యార్డ్ రూపు రేఖలు

- గత ప్రభుత్వంలో మార్కెట్ యార్డులు నిర్వీర్యం
- రెండోసారి రైతులకు సేవ చేసే భాగ్యం నా అదృష్టం
- మార్కెట్ పాలకవర్గం వార్షికోత్సవ వేడుకల్లో చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడి





వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మార్కెట్ యార్డుల రూపు రేఖలు మార్చడం జరిగిందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డులు నిర్వీర్యం అయ్యాయని వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తనకు రెండోసారి అవకాశం రైతులకు సేవ చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ గా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన పాలకవర్గం వార్షికోత్సవ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ పాలక వర్గ సభ్యులను రైతులు. మార్కెట్ యార్డ్ వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2007 నుంచి 2010 వరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేయడం జరిగిందని తిరిగి ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చొరవతో రెండవసారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాను బాధ్యతలు స్వీకరించడం రైతులకు జీవితాంతం రుణపడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రైతుల సంక్షేమం కోసం 80,000 కోట్ల రూపాయలను రుణమాఫీ. రైతు భరోసా. వరి ధాన్యం కొనుగోలు. ఇతర అవసరాలకు ఖర్చు పెట్టిన ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిందని అన్నారు. వనపర్తి మార్కెట్ యార్డ్ కమిటీ ఏర్పడి సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా ఈ వార్షికోత్సవమని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాను బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఆవిష్కృతంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడం జరిగిందని మార్కెట్ యార్డులో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రైతులకు పూర్తి రక్షణ కల్పించడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం త్రాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు. ఇతర వసతులను కల్పిస్తూ మార్కెట్ యార్డులో అధ్వానంగా ఉన్న సిసి రోడ్లు ప్లాట్ ఫారాలు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వల్ల మార్కెట్ యార్డులో వర్షపు నీరు నిండుకొని రైతులు పండించిన పంట నీటిపాలు అయిందని ఈ విషయంపై చైర్మన్ తన బాధ్యతను నిర్వర్తిస్తూ వర్షపు నీరు నిల్వ లేకుండా గుంతలు గుంతలు ఉన్న మార్కెట్ యార్డ్ ప్రాంతం సుందరవణంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం 43 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దీనితోపాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం 9.50 లక్షల కోట్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసి అప్పు చేసిందని ఆరోపించారు. నిధులు ఖర్చు చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు గతంలో చేసిన అప్పు ఇప్పటికీ పెండింగ్ లోఉందని అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు ఇప్పటికీ తీరలేదని ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని ఎక్కడ చూసినా మార్కెట్ యార్డులో సమస్యలు దర్శనమిస్తున్నాయని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో కూడా గత ప్రభుత్వం తప్పిదం వల్ల ఇప్పటికి నిరుపయోగంగా ఉన్నాయని అట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యాడోలోని మొత్తం 90 షాపులను తక్కువ ధరలకు వివిధ వ్యాపారస్తులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుల్లో ఉన్న షాపులకు విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతోపాటు వి ద్యుత్ మీటర్లను బిగించడం జరిగిందని అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో గతంలో ఉన్న పెద్దమందడి . ఖిల్లా గణపురం. రైతులకు ఇబ్బందులు తొలగించేందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆయా మండలాలలో కొత్తగా మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి రైతులకు పుణ్యం కట్టుకున్నారని అన్నారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గోపాల్పేట. రేవల్లి .ఏదుల మండలాలకు కూడా ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేసిన గొప్ప చరిత్ర వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి దక్కిందని అన్నారు. ప్రతి ఒక్కరు గతంలో వనపర్తి మార్కెట్ కు ధాన్యం తరలించడం వల్ల అనేక సమస్యలు ఇబ్బందులు కష్టాలు నష్టాలు భరిస్తున్న రైతులను గమనించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రత్యేకంగా ఎక్కడికక్కడ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి రైతులకు చేదోడు వాదోడుగా ఆయన కృషి చేశారని అన్నారు. అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పుష్కలంగా వర్షాలు రావడం చెరువు .కుంటలు. రిజర్వాయర్లు కళకళలాటు రైతులు అధిక మొత్తంలో పంటలు పండిస్తున్నారని రికార్డ్ స్థాయిలో ధాన్యం మార్కెట్ యార్డులో ఎప్పుడు లేని విధంగా ఈసారి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తాను శక్తి వచ్చిన లేకున్న కృషి రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తూ రైతులు పండించిన పంటకు బాధ్యత భరోసా కల్పిస్తూ మార్కెట్ యార్డులో తగిన వసతులతో పాటు గిట్టుబాటు ధర. వరి ధాన్యానికి బోనస్ చెల్లించడం ధాన్యము కొనుగోలు కేంద్రాల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి. పాలకవర్గ సభ్యులు. కొత్త గొల్ల కృష్ణయ్య. చీపుర్ల శ్యాంసుందర్ రెడ్డి. రాములు నాయక్. గోపాల్ నాయక్. ఉమేష్ కుమార్. సురేష్ ఆగు పోగుల. లతీఫ్ హుద్దీన్. బండారు రాజేందర్. సదుర్ల శారద. తోపాటు వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. కృష్ణ. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్. దళిత నాయకుడు వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ధనలక్ష్మి.ఎస్ ఎల్ ఎన్. రమేష్. యాపర్ల రాంరెడ్డి. మాజీ కౌన్సిలర్ బ్రహ్మం. కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్యుతాపురం తిరుపతయ్య. రైతులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు కలెక్టరేట్ లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తిపుల్ ఐటీ కి విద్యారుల ఎంపిక..



టేక్మాల్, జులై 5 (విజన్ ఆంధ్ర): టేక్మాల్ మోడల్ ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి బాసర ట్రిబుల్ ఐటీకి టేక్మాల్ ఇద్దరు విద్యార్థులు ఎంపిక య్యారు. టేక్మాల్ మోడల్ పాఠశాలలో టేక్మాల్ గ్రామానికి చెందిన సంజన , గొల్లగూడెం గ్రామానికి చెందిన స్వేత పదో తరగతిలో టాపర్ గా నిలిచి ట్రిబుల్ ఐటీ కి ఎంపికైయ్యారు. టేక్మాల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిలు తెలిపారు. మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, భాజపా మండల అధ్యక్షులు శంకర్ యువజన సంఘాలు విద్యార్థి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జులై 5 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): వనమహోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామ పంచాయతీలో శనివారం సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, మొక్కలు నాటడమే కాక, వాటిని పరిరక్షించడంలోనూ ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్‌ను సబ్స్క్రైబ్ చేసుకోవాలి

**వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెం. 18004257109 ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# మాట ఇచ్చాడు... ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు

**ఆయనే మన షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**5 కోట్ల రూపాయలతో పరిగి రోడ్డు నుండి సీఎస్కే కాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం**

**అంగరంగ వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం**

**పట్టణంలోని పలు వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



రంగారెడ్డి బ్యూరో, జూలై 05(విజన్ ఆంధ్ర): గత నెలలో సీఎస్కే కాలనీ అభివృద్ధి కొరకై ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన వెల్ఫేర్ కమిటీ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలవడానికి వెళ్లినప్పుడు, కమిటీ వాసుల కోరిక మేరకు పరిగి రోడ్డు నుండి సీఎస్కే కాలనీ వరకు ఐదు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తాను అంటూ మాట ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ పరిగి రోడ్డు నుండి సీఎస్కే కాలనీ వరకు రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈరోజు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల సీఎస్కే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు అరటి యాదయ్య, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, కోశాధికారి బాలకృష్ణ లతో పాటు కాలనీ కి సంబంధించిన ప్రముఖులు, విల్లాల ఓనర్లు, కాలనీ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఇంతకుముందు లాభాపేక్షతోనే పనులు జరిగాయని, అందువల్లనే నాసిరకం పనుల వల్ల అవి పూర్తిగా పాడైపోవడంతో తిరిగి వాటి పైనే పనులు చేయాల్సిన అవసరం వస్తుందని, మాస్టర్ ప్లాన్ లేకుండా, ప్రణాళిక బద్ధం కాకుండా గతంలో పనులు జరిగాయని ప్రస్తుతం అలా కాకుండా పక్కా మాస్టర్ ప్లాన్ తో, ప్రణాళికాబద్ధంగా, ఇంజనీర్ల పర్యవేక్షణలో, లెవెల్ ఎస్టిమేట్ పూర్తి చేసి కచ్చితత్వంతో, పూర్తి సామర్థ్యంతో నిర్మాణ పనులు చేయిస్తామని, పార్కుల విషయంలో కూడా గతంలో ప్రహరీ గోడలు నిర్మించి వదిలిపెట్టిన లాగా కాకుండా పార్కులను పూర్తిగా అభివృద్ధి పరిచి పిల్లలకు, మహిళలకు, వయోవృద్ధులకు కూడా పనికి వచ్చే విధంగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దామని అన్నారు. అంతేకాకుండా పట్టణంలోని 15 పార్కుల సుందరీకరణకు కూడా తమ ప్రయత్నం కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో పార్టీలకతీతంగా ప్రజల సహకారం ఎంతో బాగుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, ప్రముఖ రాజకీయ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం, సీఎస్కే విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అరటి యాదయ్య, నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్ మరియు పోలేపల్లి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బీవీ ప్రసన్నకుమార్, కోశాధికారి మ్యాన బాలకృష్ణ, అడ్వైజరీ కమిటీ డాక్టర్ శివానంద్ లతో పాటు పలువురు సీఎస్కే కాలనీ విల్లాల ఓనర్లు, కాలనీ మహిళలు, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10 న మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ సమావేశాలు

**విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, జులై 05: (విజన్ ఆంధ్ర) ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సమావేశాలపై.జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు.విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్ టీచర్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో వన్–టు– వన్ సమావేశంనిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం గురించి సంబందిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్ లతో పేరెంట్స్ చర్చించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా.. తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత అన్న విషయాన్ని ఇందులో తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి చాలా వివరణాత్మకంగా ఆ విద్యార్థి యొక్క 6 నెలల అభివృద్ధికి సంబంధించి హోలిస్టిక్ రిపోర్టుని కూడా అందివ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే. పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావలి అన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహూత పడతాయని తెలి పారు. ఆరోజు పాఠశాల కళాశాలలో విద్యార్థు లకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఆరోజు పాఠశాలల్లో మిడ్ డే మీల్ ఆరోజు మెనూ ప్రకారం తల్లిదండ్రులకు వడ్డించడం జరుగుతుందన్నారు. మిడ్ డే మీల్ లో విప్లవాత్మక మార్పులు జరిగాయని రాష్ట్రంలో మొదటి సారి స్మార్ట్ కిచెన్ ను సి కే దిన్నే, జమ్మలమడుగు లో త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు.నాలుగవ తరగతి పైబడిన విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు నమస్కరించి అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. లీప్ యాప్ ద్వారా విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత గ్రీన్ పాస్ పోర్టు పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా పిల్లల్లో చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. జులై 10వ తేదీన ఉదయం చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల వారీగా ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాల కమిటీలు,దాతలు,తల్లిదండ్రులు భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు నూతన బాటలు వెయ్యాలని కోరారు.విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీట్స్ నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని అందుకు మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించాలనీ కోరారు.

# నాచారం ఆలయ కమిటీ అభినందన సభ మహోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం, 05 జూలై 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల పరిధిలో గల నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్, ఆలయ డైరెక్టర్లతో అభినందన సభ కార్యక్రమం నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలని సూచించడం జరిగింది. ఆలయ అభివృద్ధి కోసం తన వద్దకు వస్తే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి అభివృద్ధికి కావాల్సిన నిధులు తేవడానికి ముందు వరుసలో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రతి నిరుపేదకు అందే విధంగా నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టే వ్యక్తులు ఉన్నారని, వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, వారికి త్వరలో అధిష్టానం సరియైన నిర్ణయం తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేసే రోజులు వస్తాయని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా తన వద్దకు నేరుగా రావచ్చని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని, అలాంటి వ్యక్తులకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాచారం గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్, డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్, శ్రీహరి, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, పద్మ, వెంకటేష్, ఉషశ్రీ, నాగరాజు, కిష్టయ్య తిరుమల్ రావు, జగన్నాథ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంగునూరు సత్యనారాయణ, అయిత సత్యనారాయణ, గాడి పల్లి శ్రీనివాస్, పురుషోత్తం, నక్క రాములు గౌడ్, రాజు రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు వనమాల శంకర్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాచారం గుట్ట దేవస్థానం అధికారులు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌ను "షాన్ దార్ నగర్" గా మారుస్తా..!

**షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**మొత్తం "ఆరు వార్డుల్లో" రూ. 21కోట్ల 58 లక్షల 75 వేలతో అభివృద్ధి**
**షాద్‌నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తాం**
**"ఎమ్మెల్యే" సుడిగాలి పర్యటనతో సుడి తిరిగిన పట్టణ అభివృద్ధి**
**కన్నుల పండుగగా సాగిన శంకుస్థాపనల కార్యక్రమం**
**కాంగ్రెస్ సైన్యంతో "బుల్లెట్ బైకు"పై ఎమ్మెల్యే శంకర్ పర్యటనలు**
**మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనల ఏర్పాట్లు**
**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం హాజరైన బస్తీ వాసులు**



రంగారెడ్డి బ్యూరో, జూలై 05(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ పట్టణాన్ని షాన్ దార్ నగర్ గా మారుస్తానని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం బస్తివాసులు శంకుస్థాపనలకు తరలిరావడం హర్షించదగ్గ పరిణామం అని పట్టణంలో నూతన ఒరవడి మొదలైందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. శనివారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరు వార్డుల్లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" సుడిగాలి పర్యటన ద్వారా అనేక వార్డుల్లో మొత్తం "ఆరు వార్డుల్లో" రూ. 21కోట్ల 58 లక్షల 75 వేలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అనేక వార్డులో వివిధ కార్యక్రమాలలో భాగంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇతర పనులకు ఎమ్మెల్యే శంకర్ లాంచనంగా శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమాల కోసం బస్తీ వాసులు తరలిరావడం పట్ల ఎమ్మెల్యే శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా స్పందించిన నాడే ఆయా వార్డులు అభివృద్ధి చెందుతాయని పట్టణం మొత్తం సుందరీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మూడోవాడు చటాన్ పల్లిలో మొదట సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 21 వ వార్డులో సిసి రోడ్డు పనులు, ఆరో వార్డులో టీచర్స్ కాలనీ మరియు సాయిబాబా కాలనీలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఏడో వార్డులో సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తొమ్మిదో వార్డులో భగీరథ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మరియు జిహెచ్ఆర్ పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10వ వార్డులో పరిగి రోడ్డు నుంచి సీఎస్కే వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు పెద్ద ఎత్తున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత సయ్యద్ ఇబ్రహీం తదితర సీఎస్కే సంక్షేమ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే కార్యక్రమానికి సయ్యద్ ఇబ్రహీం స్థానికులు తరలిరావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

గతంలో నాణ్యతలేని పనులు..

గత ప్రభుత్వం పట్టణంలో నాణ్యతలేని పనులు చేపట్టి అనేక ముఖ్యమైన కాలనీలో సిసి రోడ్లు తెల్లబోయాయని ఎమ్మెల్యే శంకర్ విమర్శించారు. ఒక మాస్టర్ ప్లాన్ సరిగ్గా లేక ఇంజనీరింగ్ వ్యవస్థ సరైన నిర్ణయాలు తీసుకోలేక సిసి రోడ్లు గుంతల మయమయ్యాయని, రాళ్లు తేలిపోయాయని విచారం వ్యక్తం చేశారు. గత కాంట్రాక్టర్ల పనితీరు ఆనాటి పాలకుల లాభపక్ష తదితర అంశాలతో అభివృద్ధి పనులు పట్టణంలో నాణ్యత లేకుండా జరిగాయని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. పార్కులు సిసి రోడ్డు అంతర్గత మురుగు కాలువలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రాజకీయాల్లో కొతీతంగా ప్రజలు మెచ్చిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

నీ బుల్లెట్టు బండి ఎక్కి వచ్చేస్తారో..

నీ బుల్లెట్టు బండి ఎక్కి వచ్చేస్తారో.. అన్నట్టు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన వాహనాన్ని వదిలి మున్సిపల్ పట్టణంలో కార్యకర్తల బుల్లెట్టు బైకులపై అభివృద్ధి పనుల కోసం పర్యటించారు. అందే మోహన్, శ్రీశైలం గౌడ్, పులిమామిడి రాజేష్ తదితర బుల్లెట్ వాహనాలపై ఎమ్మెల్యే ఆరు వార్డులలో పర్యటించారు. యువ కార్యకర్తలతో మమేకమై ఎమ్మెల్యే శంకర్ కళ్ళజోడు పెట్టుకుని కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు సాగారు. ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసిన ప్రతి కాలనీలలో స్థానికులు బ్యాండ్ బాజా, టపాసుల మోతలతో కార్యక్రమాలను రక్తి కట్టించారు. భారీ స్వాగత సత్కారాలతో ఎమ్మెల్యే శంకర్ పర్యటనలు జరిగారు.. అదేవిధంగా ఆయా కాలనీలలో బస్తీ పెద్దలతో వారి స్వగృహాలకు వెళ్లి ఎమ్మెల్యే కాసేపు తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అదేవిధంగా సీనియర్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, జమ్రుద్ ఖాన్, సర్వర్ పాషా, శ్రావణి, సీఎస్కే శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, జాకీరుద్దీన్, ముబారక్, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, లింగారెడ్డి గూడా అశోక్, పార్టీకి చెందిన పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్ళవద్దు
### డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ కౌన్సిల్ బానోత్ స్వామి దాసు




ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంన బండారుపల్లి గ్రామ తెలంగాణ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ..... ర్యాగింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒక విద్యార్థి వలన మరో విద్యార్థికి తన మాట వల్లకానీ, ప్రవర్తన వల్లకానీ మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టడం ర్యాగింగ్ కిందికి వస్తుందని, ర్యాగింగ్ జోలికి వెళ్లోద్దని, విద్యార్థి దశ ఎంతో విలువైనదని, మంచిగా చదవుకొని బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ,విద్యార్థులకు విద్యాహక్కు చట్టం , బాల్యవివాహ నిరోధకచట్టం గురించి వివరించి ఉచిత న్యాయం ఎలా పోందాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, అధ్యాపకులు ఏ. రాజేష్ కుమార్, బి. శ్రీనివాస్, ఎం. రాము, ఎం. రామనీల , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రామక్కపేటలోని పలికల గురుకుల పాఠశాల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి జులై 5: దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులుతో మాట్లాడుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బాధపడవద్దని నేను కూడా హాస్టల్ లో చదువుకుని వచ్చా అందరూ బాగా చదవాలి. యోగ, కోకో చాలా ఆటలు బాగా ఆడాలని టెన్షన్ లో సమస్య ఎలా పరిస్కరించుకోవాలో ఆటలు నేర్పిస్తాయని మరి ఒక రోజు నైట్ డిన్నర్ సమయం లో వస్తానని విద్యార్థులకు తెలిపారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుని బాధ్యత ప్రిన్సిపల్ మరియు సిబ్బంది అని తెలిపారు.

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన బందోబస్తు చర్యలు
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి జులై 05,(విజన్ ఆంధ్ర): జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఈ.వి.ఎం. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ జులై 5(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



నిర్మల్ జులై 5 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఆధ్యాత్మిక క్షేత్రాలయినా కానిపాకమ్, అరుణాచలం, పలని, పాతాళషెంబు, మధుర మీనాక్షి,రామేశ్వరం, శ్రీరంగం, భద్రాచలం,అన్నవరం, శ్రీశైలం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ నెల 10 న గురుపౌర్ణిమ ఉన్నందున అరుణాచలం గిరిప్రదక్షిణ కొరకు నిర్మల్ నుండి 9 వ తేదీ మ!! ఒంటి గం!!కు అరుణాచలం బస్సు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సు 9 వ తేదీన నిర్మల్ నుండి బయలుదేరి 10 తేదీ ఉద!! 7 గం!!లకు కానిపాకం చేరుకుంటుందని వరాహసిద్దీవినాయక దర్శనం అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం సాయంత్రం అరుణాచలం చేరుకుంటుంది. అక్కడ అరుణాచలేశ్వరుని దర్శనం గిరిప్రదక్షిణ ముగించుకొని మరుసటి రోజు బయలు దేరి గద్వాల్ జిల్లా అలంపూర్ జోగులాంబ ను దర్శించుకొని నిర్మల్ చేరుకుంటుందని అయిన తెలిపారు. ఛార్జి ఒకరికి 4900/- ఉంటుందని అయిన తెలిపారు. భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే పెట్టుకోవాలని సూచించారు. మరొక బస్సు 16 జులై రోజు నిర్మల్ నుండి బయలుదేరి కానిపాకం, అరుణాచలం, పలని, పాదాలషెంబు కరంగిల్ మాల, మధుర మీనాక్షి, రామేశ్వరం, శ్రీరంగం రంగనాయ విష్ణు మూర్తి దర్శనం చేసుకొని 21 తేదీ సాయంత్రం నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ప్యాకేజ్ ఒకరికి 7500/- ఉంటుందని భోజన, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాలని ఆయన తెలిపారు. అలాగే 9 జులై రోజు రాత్రి 8 గం!!లకు శ్రీశైలం నడుపుతున్నామని నిర్మల్ నుండి రాత్రి 8 గం!!లకు బయలుదేరి ఉద!! శ్రీశైలం చేరుకొని దర్శనం చేసుకొని సాయంత్రం శ్రీశైలం నుండి బయలుదేరి తెల్లవారుజామున నిర్మల్ చేరుకుంటుందని ఛార్జి ఒకరికి 2250/- రూ!! లు ఉంటుందని తెలిపారు. ఇవి కాకుండా వీటి తర్వాత భద్రాచలం, అన్నవరం, ప్రయాగ్ రాజ్, అయోధ్య, కాశీ, మొదలగు పుణ్య క్షేత్రలకు ప్రత్యేక బస్డులు నడుపుతామని ప్రయాణికు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొని మీ మొబైల్ లో కానీ మా రిజర్వేషన్ కౌంటర్ లో గాని ముందస్తుగా టికెట్ బుక్ చేసుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

## స్వచ్ఛత - పచ్చదనం - ఆరోగ్యంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్



నిర్మల్ జులై 5(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి-పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఒక వ్యక్తి - ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారుల తో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనతో సర్వతోముఖాభివృద్ధి వైపుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి:
### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్, జులై 5 (విజన్ ఆంధ్ర: 126 - జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ -బి, సీ బస్తీలలో సుమారు 47.00 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపుగా అభివృద్ధి చేయడమే మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, శశి, బాబు గౌడ్, సయ్యద్ సాజిద్, ఇందిరా గౌడ్, త్రివేణి, నాని, పాపులు గౌడ్, మజ్జి శ్రీను, జయ కృష్ణ, మనోజ్, ముంతాజ్, గిరి, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, హనుమంతు, సత్యనారాయణ, గణేష్, వెంకటేష్, మహమూద్, అంజయ్య నగర్ - బి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్, ఉపాధ్యక్షులు సోమేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుచ్చిబాబు, లక్ష్మారెడ్డి, వీరేశం, సంజీవరెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, జంగారెడ్డి, నందకుమార్, దుర్గాప్రసాద్, రాజు, జయశ్రీ, భూలక్ష్మి, బాలలక్ష్మి, రాధా, అమరావతి, అంజయ్య నగర్ -సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గురువయ్య, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు పాండు, కోశాధికారి అశోక్ గౌడ్, కాలనీ నాయకులు నాగరాజు ముదిరాజ్, బాబురావు, అరవింద్, రాము, రమేష్, యాదగిరి, భీమయ్య, రాజశేఖర్, లాలయ్య, సుధాకర్, వెంకటయ్య, లక్ష్మి, లలిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల వరకు బాసర ఆలయ పునర్నిర్మాణం చేపట్టాల్సిందే

**-లేనిపక్షంలో ఆందోళన బాట..**
**-త్వరలో 30 పడకల ఆసుపత్రి**
**లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం**
**-ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్**

భైంసా,జూలై 05(విజన్ ఆంధ్ర): గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు బాసర ఆలయ అభివృద్ధి విషయంలో చిన్నచూపు చూస్తున్నాయని,42 కోట్ల రూపాయల నిధులు తక్షణమే విడుదల చేయాలని,ఆలయ పునర్నిర్మాణం చేపట్టే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు,శనివారం తహసిల్దార్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు..ఆలయ పునర్నిర్మాణం చేపట్టకపోతే వచ్చే దసరా దీపావళి రోజుల్లో నిరాహార దీక్షకు పూనుకుంటానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,2027 జూన్ లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని కోట్లాది భక్తులు వస్తున్నందున ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు,వెనక్కి మళ్ళీన నలభై రెండు కోట్లు నిధులను తక్షణమే ఇవ్వాలన్నారు, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బాసర అభివృద్ధికి నోచుకోలేదని,అడెల్లీ లో 50 కోట్లతో ఆలయ నిర్మాణం పూర్తయిన విషయాన్ని గుర్తు చేశారు, అదేవిధంగా రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బాసర లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు, కాలువలు మరమ్మతులు చేపట్టడంతో గతం కంటే భిన్నంగా 1600 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు,లిఫ్ట్ ఇరిగేషన్ కు త్వరలో కోటి 12 లక్షల రూపాయల నిధులు మంజూరు కానున్నాయని,టెండర్లు వేసి పనులు చేపడతామని చెప్పారు,ఈ విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని పలుమార్లు కలవడం జరిగిందన్నారు,నాలుగు కోట్ల రూపాయలతో అమ్మవారి క్షేత్రంలో పై పడకల ఆసుపత్రిని కడతామన్నారు,కేంద్ర ప్రభుత్వ నిధులతో బాసర రైల్వే స్టేషన్ ను ఆధునికరించామని వచ్చే సంవత్సరం వరకు డబుల్ లైన్ పూర్తి చేస్తామన్నారు,వందేమాతరం ఎక్స్ ప్రెస్ బాసర నుండి వెళ్లే విధంగా




కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు చెప్పారు, అదేవిధంగా వచ్చే సంవత్సరం కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించి తీరుతామన్నారు, త్వరలో బాసరకు 100 గదుల ఆధునీకరణ పూర్తయిన సందర్భంగా శాఖ మంత్రి కొండా సురేఖ రామన్నరని,ఆలయానికి సంబంధించిన పలు సమస్యలను చెబుతామన్నారు,ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు,కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు అధికారులు,స్థానిక నాయకులు, లబ్దిదారులు, తదితరులు,పాల్గోన్నారు..

# రాజకీయ పార్టీలకు తగ్గేదేలే...

## ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే.....

**బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ**



ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గోవిందరావుపేట మండలం,చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ది ప్రభుత్వ హత్యేనని, చల్వాయి సమాచారం గ్రూప్ లో గత 2 నెలల నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రాలేదని అడుగగా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి భయపెట్టడం,వేధించడం ద్వారానే మనస్తాపంతో చనిపోయాడని, కాంగ్రెస్ తోబాటు బీఆర్ఎస్ , బిజెపి పార్టీలు కూడా రమేష్ చావుకు కారణమనని రాజశేఖర్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మైన సతీశ్,జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థపూలే,,జిల్లా కార్యదర్శి కలువల నరేష్,పుల్యాల కృష్ణ,,బహుజన కళాకారుడు పోరిక శ్యామలా నాయక్,జిల్లా నాయకులు సమ్మయ్య,అర్జున్ పాల్గొన్నారు.

**బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..**
**ఫరూక్ నగర్ మండల గ్రామ కమిటీల పూర్తి సందర్భంగా విజయోత్సవ సభ.**
**హాజరైన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్, తదితర బీసీ సేన శ్రేణులు**



రంగారెడ్డి బ్యూరో, జులై05(విజన్ ఆంధ్ర): రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా బీసీ సేన పనిచేస్తుందని, రాజకీయ పార్టీలకు తగ్గేదేలే అనే విధంగా గ్రామ గ్రామన బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేస్తూ బీసీల ఐక్యతను చాటుతున్నామని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఫరూక్నగర్ మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల్లో బీసీ సేన కమిటీలను పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మల్లికార్జున కన్వెన్షన్ హాల్ లో బీసీ సేన విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. బీసీ సేన తాలూకా అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి సంయుక్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ... బీసీలు అంతా ఐక్యతగా ఉండి రాజకీయంగా అందరూ ఎదగాలనే ఈ బిసి సేన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.4%ఉన్న అగ్రవర్ణాల వారు 50 శాతం ఉన్న బీసీలను పాలిస్తున్నారని, మనమంతా ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయి వరకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి కాంగ్రెస్ లు బీసీలను నమ్మించి మోసం చేస్తున్నాయన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం బీసీలు గెలుపొందాలని, అప్పుడే అనుకున్న స్థాయిలో మనం రాణించగలుగుతామని ఆయన బిసి శ్రేణులకు వివరించారు. బీసీ అభివృద్ధి కోసం ఆర్ కృష్ణయ్య 45 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ బీసీ సేన అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

ఎదగాలి... నిలవాలి...: జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్

రాజకీయంగా, ఆర్థికంగా బీసీ లు ఎదగాలి నిలవాలని, గడప లోపల మన కులం.. గడప దాటితే బిసి కులమని బీసీ శ్రేణులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్ వివరించారు. జిల్లాలోనే షాద్నగర్ నియోజకవర్గంలో బీసీ సేన దూసుకుపోతుందని, ప్రతి గ్రామంలో బీసీ సేన అభివృద్ధి కోసం మహిళలు గడప దాటి రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. మహిళలను గౌరవించడం ఇంటి నుంచి మొదలుకోవాలని, అప్పుడే ఎవరు మరింత ఉన్నతంగా రాణిస్తారని ఆయన కొనియాడారు.

జలజక్క ఆదర్శనీయం : బీసీ సేన శ్రేణులు

బీసీ సేన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్న జలజక్క మనందరికీ ఆదర్శనీయమని పలువురు బీసీ శ్రేణులు కొనియాడారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలో గ్రామ మహిళా బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఇతర మండలాలకు ఆదర్శంగా నిలిచారని వారు అభినందనలు తెలిపారు. జలజక్కాను ఆదర్శంగా తీసుకొని బీసీ సేన ను జాతీయస్థాయిలో మరింత ఉన్నతికి తీసుకెళ్లడానికి మనమందరము కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అనంతరం జలజక్క దంపతులను బీసీ శ్రేణులంతా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అధ్యక్షులు ఏం గిరిబాబు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు పాలది శ్రీనివాస్, షాద్నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి, టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, సీనియర్ నాయకులు గడ్డమీది రమేష్, చౌదరిగుడ మండల అధ్యక్షురాలు జయ, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత, నందిగామ మండల అధ్యక్షురాలు జ్యోతి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, కోశాధికారి చందులాల్, అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, టౌన్ కార్యదర్శి రవి, కొందుర్గు మండల అధ్యక్షుడు రమేష్, నందిగామ మండల అధ్యక్షులు నరసింహులు వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు, బిసి శ్రేణులు పాల్గొన్నారు.




## సీఐ,ఎస్సై కు సన్మానం....




తానూర్,జూలై 05 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన తానూర్ లోని పోలీస్ స్టేషన్ లో శనివారం ముధోల్ సిఐ మల్లేష్ మరియు తానూర్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై షేక్ జుబేర్ ను మండలంలోని దహగాం గ్రామ మాజీ సర్పంచ్ సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు...

## నేనిచ్చిన మాట నా ప్రతిజ్ఞ... దాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత...

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**3, 21, 6, 7, 9, 10 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**
**ఒకే రోజు షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో 21 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.**
**అడుగడుగునా ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన ఆయా కాలనీవాసులు, పార్టీ నేతలు.**






రంగారెడ్డి బ్యూరో, జూలై 05(విజన్ ఆంధ్ర): నేనిచ్చిన మాట అది నా ఆత్మకు మూలం... చేసుకున్న ప్రతిజ్ఞ కఠిన శిలకు సత్యం.... దాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత పవిత్రం... నాకది గౌరవం, నలుగురిలో సగౌరవం.... పలికిన పలుకుకు నేనే ప్రాణం, నేనే తోడు అంటూ మాటకు కట్టుబడి ఉండటమే తన జీవిత సత్యంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 3,21,6,7,9,10 వార్డుల్లో గల పలు కాలనీలలో పార్కులు, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజి పనులను ఆయన భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. షాద్ నగర్ మున్సిపల్ ను మోడల్ మున్సిపల్ గా తీర్చిదిద్దడంలో భాగంగా వార్డుల వారీగా 21కోట్ల పైచిలుకు నిధులతో ఆయా వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు డప్పు వాయిద్యాలతో ఘన పలుకుతూ శాలువాలతో సత్కరించి వార్డులో అభివృద్ధికి మేము సైతం అంటూ ఎమ్మెల్యే వెంట నడిచారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం పదో వార్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ... షాద్ నగర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అవసరమైన పనులను చేపట్టడితేనే అసలైన ఆనందం, తృప్తి ఉంటుందన్నారు. సుమారు 100 కోట్ల నిధులతో మున్సిపల్ సుంద్రీకరణ చేపట్టబోతున్నామని అందులో భాగంగానే నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు, మరో రెండు రోజుల్లో మిగతా వార్డులో మిగతా సహితం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నారని, అందుకు తగ్గట్లుగానే నిధులు కేటాయిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో ఇష్టానుసారంగా, చేయడంతోనే నేడు అక్కడక్కడ వేసిన సిసి రోడ్లనే మళ్లీ వేయాల్సి వస్తుందని, అవగాహన రహితంగా పాలన చేశారని ఆయన విమర్శించారు. పాత జాతీయ రహదారి, పరిగి రోడ్డు, అందుకు నిదర్శంగా నిలిచాయని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలకు అతీతంగా మున్సిపల్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రణాళికబద్ధంగా పనులను చేపట్టడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు వాటికి తావు లేకుండా అధికారులతో, మున్సిపల్ కమిషనర్ తో చర్చించి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. అభివృద్ధి జరగాలంటే అన్ని వర్గాల వారి ఐక్యమత్యంతోనే సాధ్యమవుతుందని, ప్రజలకు అవసరమైన విధంగా చేయడమే తమ లక్ష్యమని, ప్రజా పాలనలో ప్రజలుమెచ్చే విధంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అదేవిధంగా సీనియర్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, జమ్రుద్ ఖాన్, సర్వర్ పాషా, శ్రావణి, సీఎస్కే శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, జాకీరుద్దీన్, ముబారక్, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, లింగారెడ్డి గూడా అశోక్, పార్టీకి చెందిన పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమరభేరి సభతో కాంగ్రెస్ కార్యకర్తలు నేతల్లో ఫుల్ జోష్


**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఇంటికి అందించాలి...**
**- యావత్ భారతదేశానికే ఆదర్శం రైతు భరోసా పథకం అమలు...**
**- కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి..**
**- ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**



వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభరి సభతో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో 119 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయని అవి నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 153 కాబోతున్నాయని కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోయే కాలంలో మంచి రోజులు ఉంటాయని నామినేటెడ్ పదవుల బర్తీ వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే రాష్ట్ర అధినాయకత్వానికి సూచించడం జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో కేవలం 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల ఖాతాలో జమ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు ఈ గొప్ప విజయాన్ని రైతులకు ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు అలాగే ఇందిరమ్మ ఇండ్లు. ఉచిత విద్యుత్తు. ఆర్టీసీ బస్సు ప్రయాణం. ఆరోగ్య శ్రీ పెంపు. నూతన రేషన్ కార్డుల మంజూరు. పాత రేషన్ కార్డులలో సభ్యుల చేరికలు. వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఎం సహాయ నిధి వల్ల పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు రూ : 500 బోనస్ వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యకర్తలతో కలిసి సామాజిక న్యాయ సభకు వెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుండి పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇంటి పెద్ద కొడుకుగా.. అన్నగా.. తమ్ముడిగా.. పనిచేసే పెడతానని ఆయన అన్నారు..

## అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠా సభ్యులపై పిడి ఆక్ట్ నమోదు


**- ఒక సంవత్సర కాలం నో బెయిల్ జైలుకే పరిమితం.**
**- తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పిడి ఆక్ట్ తప్పదు.**
**- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర,**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా లో దారి దోపిడీలు, దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠా సబ్యులపై పిడి ఆక్ట్ నమోదుచేసి జైలుకు పంపినట్లు ఎస్పీ ఏం రాజేష్ చంద్ర శనివారం తెలిపారు. వీరికి

– ఒక సంవత్సర కాలం నొ బెయిల్ ఉంటుందని, జైలుకే పరిమితం అన్నారు.తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పిడి ఆక్ట్ తప్పదని హెచ్చరించారు . 1) చోండా అలియాస్ కూలీ పవార్, తండ్రి: కిషన్ పవార్, (30), 2) జాకీ గుజ్జియ బోస్లే, తండ్రి: గుజ్జియ బోస్లే,(27), 3) హరీష్ పవార్ , హర్ష, తండ్రి, గుడ్డు థడ్కే పవార్, (18) 4) అనురాగ్ రత్నప్ప బోస్లే, తండ్రి పేరు: రత్నప్ప బోస్లే, (50) వృత్తి: కూలీ, నివాసం వార్ధా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్ర కు చెందిన నలుగురు నిందితులుకు శనివారం తేదీ. 5.7.2025 న నిజామాబాద్ సెంట్రల్ జైల్ పి డి యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి, నిజామాబాద్,అదిలాబాద్ జిల్లాలో (9) దారి దోపిడీలు, దొంగతనలకు పాల్పడిన అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠా సభ్యులు. నిందితులు రోడ్డుపైన ఆగి ఉన్న వాహనాల పై దాడి చేసి వాహనాల అద్దాలు పగులగొట్టి వాహనదారులనపై పదునైన మారణాయుధాలతో దాడి చేసి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్లు మరియు రోడ్డుకు దగ్గరలోని ఇళ్ళలో కూడా దొంగతనాలు చేసియున్నారు. ఈవ్యక్తులు వారి యొక్క నేరపూరిత చర్యల ద్వారా ప్రజలలో బయాందోళనలు కలుగజేస్తూ సమాజములో శాంతి భద్రతలకు విఘాతం కలుగజేస్తున్నారు. తిరిగి సమాజంలో శాంతి, ప్రశాంతత మరియు సామాజిక సామరస్యం తీసుకరవడానికి వీరిపై పిడి ఆక్ట్ ప్రయోగించడమైనది. వలన నిందితులు ఒక సంవత్సర కాలం పాటు జైలులో ఉండే అవకాశం ఉంది.ఇకపై ఎవరైనా తరచూ నేరాలకు పాల్పడుతూ సమాజములో శాంతి భద్రతలకు విఘాతం కలుగజేస్తే అది పూర్తిగా జైలు జీవితానికి పరిమితమయ్యే అవకాశం కలదు. నేరాలు చేయడం మానుకొని, అలాంటి ఆలోచనలు రాకుండా చూసుకొంటూ మంచి సమాజ జీవితం గడపాలని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, జిల్లా ప్రజలకు సూచించారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 (విజన్ఆంధ్ర): పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయని ఎస్పీ యం.రాజేష్ చంద్ర అన్నారు. పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని,నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన (13) మంది పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని జిల్లా ఎస్పీ అలంకరించారు.

కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన వారి వివరాలు 1.ఏ.రామేశ్వర్ రెడ్డి,– లింగంపేట్ PS, 2. మధుకర్– ఎల్లారెడ్డి PS, 3. ఏ. దేవేందర్ – లింగంపేట్ PS 4.బిఎం. రాజు – దేవునిపల్లి PS, 5. సిహెచ్. సాయిలు – బిచ్కుంద, PS 6. జి. రాజు కుమార్ – బిచ్కుంద PS 7. ప్రిన్స్ బాబు – VR 8. పి. అనిల్ కుమార్– రాజంపేట PS 9. రామారావు – మాచారెడ్డి PS, 10. సిహెచ్ స్వామి – మాచారెడ్డి, 11. సిహెచ్ శ్రీనివాస్– నాగిరెడ్డి PS 12. సిహెచ్ మహేందర్– VR 13. సంజీవులు – దేవునిపల్లి గారులు హెడ్ కానిస్టేబుల్ గా, పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు బాధ్యతను పెంచడంతోపాటు, సేవా ఉత్సాహాన్ని చేస్తాయని తెలిపారు. ప్రజల సేవలో నిజాయితీగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. సీనియారిటీ ప్రకారం అందరికీ ప్రమోషన్ లభిస్తుందని, అలాగే బదిలీ ప్రక్రియలో విల్లింగ్ స్టేషన్‌లు, సీనియారిటీ, దంపతుల సేవలు, ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డులు తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని బదిలీలు జరుపుతున్నట్లు తెలిపారు.

## పారదర్శకంగా రోడ్ల విస్తరణ చేపట్టాలి - మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్

వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలోని 33వ వార్డు పెబ్బేర్ రోడ్ లో గల రోడ్ల విస్తరణ లో పూర్తిగాఆస్తి నష్టపోతున్న షాపుల యజమానులను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తరణ పనులను చేపట్టాలని తెలియచేస్తూ ఆక్రమణ గురైన స్థలాలని తొలగించి ప్రజలకు ఉపయోగపడేవిధంగా రోడ్ల విస్తరణకు ఉపయోగించుకునే విధంగా చేస్తే పూర్తిగా ఆస్తి నష్టపోతున్న యజమానులకు న్యాయం జరుగుతుందని తెలియచేస్తూ కొందరి లాభం కోసం ప్రయత్నిస్తే దాదాపు 14 షాపులు పూర్తిగా ఆస్తి నష్టపోయి జీవనం వ్యాపారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని జీవనోపాధి కోల్పోయి వీధిన పడే అవకాశం ఉన్నంది మరియు ఒకరిద్దరూ పూర్తిగా సర్వస్వం కోల్పోయే ప్రమాదం ఉన్నది కాబట్టి అలాంటి పరిస్థితులు రాకుండా పారదర్శకంగా రోడ్ల విస్తరణ పనులను చేపట్టాలని దానికి మేము పూర్తిగా సహకిరిస్తామని నష్టపోతున్న వారికి బాసటగా నిలుస్తామని తెలియజేస్తున్నారు.

# బఫర్ జోన్‌లో మాజీ ఎమ్మెల్యే
# బరి తెగింపు....

- బహుళ అంతస్తుల నిర్మాణం వెనుక భారీగా ముడుపులు ....
- హైడ్రా,ఇరిగేషన్,రెవిన్యూ సంయుక్త సర్వే...
- హైడ్రాకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో బయటపడ్డ అక్రమాలు..
- సహకరించిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు...
- అక్రమ నిర్మాణంపై హైడ్రా చర్యలుంటాయా...?



మేడిపల్లి,జూలై05(విజన్ ఆంధ్ర) :బోడుప్పల్ నగరంలో అధికారుల పనితీరు అటకెక్కిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.అంగ



బలం,ఆర్థిక బలం ఈ రెండు ఉంటే ఎంతటి అసాధ్యమైన పనైనా నిమిషాల వ్యవధిలో సాధ్యమవుతుందని బోడుప్పల్ ప్రజలకు నిర్వచనం చూపెడుతున్నారు మాజీ కొంతమంది ప్రజాప్రతినిధులు. రెండు గదుల ఇల్లు కట్టుకున్న అనుమతులు లేవు అంటూ హడావుడి చేసే రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులకు బఫర్ జోన్ లో బరితెగించి చేస్తున్న నిర్మాణాలు కంటికి కనబడటం లేదని, సామాన్య మధ్యతరగతి ప్రజలపై విరుచుకుపడే అధికారులు బఫర్ జోన్ లో అనుమతులు ఇచ్చి బహుళ అంతస్తుల మీద ప్రేమ కురిపిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని చింతల చెరువు అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.బఫర్ జోన్ స్థలాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల దీవెనలు, అధికారుల అండదండలు చూసుకొని శరవేగంగా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేస్తున్నారు. అనుమతులు లేకపోవడంతో పాటు బఫర్ జోన్లో నిర్మాణం చేపట్టడం ఆ నిర్మాణాన్ని ఏ ఒక్కరు అడ్డుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అంటున్నారు ప్రజలు.

తిలాపాపం తలా పిడికెడు అన్న రీతిలో అధికారుల తీరు.... ఈ బహుళ అంతస్తుల నిర్మాణం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయని మున్సిపల్ అధికారుల నుంచి రెవిన్యూ,ఇరిగేషన్ అధికారుల వరకు చేతులు తడిపిన తర్వాతనే భవంతి నిర్మాణం మొదలు పెట్టారని ప్రచారం లేకపోలేదు. నిన్న మొన్నటి వరకు ఈ భూమిలో ఉన్నపలంగా భవంతి నిర్మాణం చేపట్టడం ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం వంటి అంశాలు భారీగా అధికారులు ముడుపులు పుచ్చుకున్నామన్న సంకేతాలు ఇస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.దీంతో మాజీ డిప్యూటి మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది.ఇప్పటికైనా అక్రమ కట్టడంపై హైడ్రా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**హైడ్రాకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో బయటపడ్డ అక్రమాలు..**

బోడుప్పల్ నగర మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కొంతమంది కాంగ్రెస్ నాయకులతో కలిసి చింతలచెరువులోని సర్వే నెంబర్ 57 బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణం జరుగుతున్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు చింతలచెరువు పరిసరాలను పరిశీలించారు. ఒక మారు చింతలచెరువు పరిసరాలను పరిశీలించిన అధికారులు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి సంయుక్తంగా హైడ్రా సర్వే నిర్వహించి హద్దులు గుర్తించారు. దీంతో బఫర్ జోన్ బహుళ అంతస్థుల నిర్మాణం అక్రమమని చేశారని తేల్చారు.

**సహకరించిన రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులు...**

చింతల చెరువు బఫర్ జోన్ లో అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణం జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన రక్షించవలసిన రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులు కళ్ళు మూసుకొని అటువైపు చూడకపోవడంతో బరి తెగించిన అక్రమార్కులు నిర్మాణాన్ని శర వేగంగా చేశారని గుసగుసలాడుకుంటున్నారు. రెవిన్యూ,ఇరిగేషన్ అధికారుల సహకారంతోనే బఫర్ జోన్ లో నిర్మాణం జరిగిందని స్థానికులు అంటున్నారు.

**బఫర్ జోన్ అక్రమ నిర్మాణంపై హైడ్రా చర్యలుంటాయా...?**

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆద్వర్యంలో పలుమార్లు చింతల చెరువు పరిసరాలను పరిశీలించి రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి సంయుక్తంగా హైడ్రా సర్వే నిర్వహించారు.బఫర్ జోన్ లో అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణం నిజమేనని తెల్చారు.కొలతలతో అక్రమాలు జరిగిన ప్రాంతాన్ని గుర్తించారు.ఇప్పటికైనా అక్రమ కట్టడంపై హైడ్రా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## ఈవీఎం గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉంది

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


## వైభవోపేతంగా పూర్ణాహుతి కార్యక్రమం

**సంపూర్ణమైన వారాహి నవరాత్రులు...**



ములుగు జూలై 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా మందిరంలో వారాహి నవరాత్రులు శనివారం రోజున పూర్ణాహుతి కార్యక్రమంతో సంపూర్ణమయ్యాయని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఆకుల రజిని ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం రోజున ఆయన వేద పండితులు,భక్తులతో కలిసి యజ్ఞ యాగాదులతో ఆ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పెంట్లవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్



కొల్లాపూర్ జూలై 5 (విజన్ ఆంధ్ర): కొల్లాపూర్ తాలూకాలోని పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంట్లవెల్లి సెంటర్ నందు నిర్వహిస్తున్న ఇమ్మునైజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి చిన్నారికి వాక్సినేషన్ చేయలని, ముందుగానే తయారు చేసుకున్న లబ్ధిదారుల వివరాల ప్రకారం వాక్సిన్ చేయించాలని ఏ ఒక్క చిన్నారిని వదిలేయొద్దని ఆయన పెంట్లవెల్లి వైద్య అధికారులకు సూచించారు. వాక్సిన్ నమోదు వివరాలను యూవిన్ ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక వైద్య అధికారి డా. విజయ్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సిఎచ్ఓ సంపూర్ణ, ఎంపీఎచ్ఈఓ సాయి రెడ్డి, , ఫార్మసీ ఆఫీసర్ జి.కె. వెంకటేష్, ఏ.ఎన్.ఎమ్.లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర) : మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు.CPM పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కు,గొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, మరియు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహించడానికి ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ICU బెడ్ల సంఖ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా తక్కువగా వున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బెడ్స్ లేక ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ జిల్లాల నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వేలాది మంది పేషెంట్లు వస్తున్నారని, సౌకర్యాలు మరింత పెరిగేలా వైద్య సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కల్పిస్తామని వారు తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు కు ప్రతి నెల నెలా తప్పకుండా టైం ఇస్తున్న ప్రముఖ డాక్టర్లు సి.భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల.రంగారావు, జి.రాజేష్ వెంకటేశ్వర్లు, భాస్కర్, రమణా రెడ్డి తదితర డాక్టర్లకు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, bvk మేనేజర్ వై.శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నరసింహారావు, సుధాకర్ , శివనారాయణ, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, జె వెంకన్న బాబు, పి వాసు, అఫ్జల్ , పి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

## అద్భుతంగా ఆకట్టుకున్న "పుడమి" సినిమా ప్రివ్యూ



హైదరాబాద్ జులై 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : అన్నదాత ఐన రైతు పంటను పండించడానికి ఎన్నో సమస్యలను, కష్ట నష్టాలను ఎదురుకుంటున్నాడని చివరికి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అన్ని విధాలుగా నష్టపోతూ సమస్యల వలయంలో చిక్కుకుంటున్నా మొక్కవోని దీక్షతో ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకుంటూ భూమినే నమ్ముకుని వంటలు పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సేంద్రియ ఎరువులను వాడలేక అధిక దిగుబడి కోసం విషపూరిత మందులు, పెస్టిసైడ్స్ లను వాడుతూ పంటలను పండిస్తూ మంచి దిగుబడి రాక అన్ని విధాల నష్టపోతూ చివరికి తన భూమి సారాన్ని కూడా కోల్పోయి అప్పుల పాలు అయిపోతున్నాడని, అన్నదాత అయిన రైతును అన్ని విధాలగా ఆదుకోవాలని, రైతన్నకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు, ప్రజలు ముందుకు రావాలని, ఆదుకోవాలని, ప్రతి రైతుకు అన్ని విధాలా తగిన న్యాయం జరగాలని అప్పుడే మన రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. రైతు పడుతున్న కష్టాలను, సమస్యలను ప్రధాన అంశంగా చేసుకుని రైతే రాజు, అతను ఎదుగాలి గొప్పవాడు కావాలి అనే అంశాన్ని ఎంచుకుని యువ దర్శకుడు సాయి కళ్యాణ్ నంద్యాల దర్శకత్వం వహించి, నిర్మాతలు శ్రీనివాస రెడ్డి రామిరెడ్డి, ఆర్. వి. రెడ్డి లు నిర్మించి అద్భుతంగా రూపుదిద్దుకున్న సినిమా "పుడమి" ప్రివ్యూను తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న సినివారం కార్యక్రమంలో ప్రదర్శించి ప్రేక్షకుల అభినందనలు అందుకున్నారు. శుక్రవారంనాడు రవీంద్ర భారతి పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్, హైదరాబాద్ లో చిత్ర బృందం ఏర్పాటు చేసిన ఈ "పుడమి" సినిమా ప్రీవ్యూని ప్రదర్శించారు. అందరిని ఎంతగానో ఆకట్టుకున్న. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, పుడమి సినిమా ప్రొడ్యూసర్ శ్రీనివాస రెడ్డి రామిరెడ్డి, యాక్టర్ శివకుమార్, యాక్ట్రెస్ మహతి, సినీ దర్శకుడు సురేష్ లంకలపల్లి, యాక్టర్లు కుమార్ రాజు, వినోద్, అంజి మామ ఇతర ప్రముఖులు, సినీ ప్రముఖులు హాజరై రైతు సమస్యలను ప్రత్యక్షంగా చూపించి వాటికి పరిష్కార మార్గాలు కనుగొనేలాగా ఈ "పుడమి" సినిమాని గొప్పగా రూపొందించి అందించిన సాయి కళ్యాణ్ నంద్యాల , చిత్ర నిర్మాత శ్రీనివాస రెడ్డి రామిరెడ్డిని ఈ సందర్భంగా ప్రశంసించి, అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీనివాస్ రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ, మంచి సందేశాన్ని రూపొందించిన ఈ చిత్రాన్ని ఓటిటి ద్వారా కాకుండా సినిమా థియేటర్లలో రిలీజ్ చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రైతు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టేలా చిత్రీకరించిన ఈ సందేశాత్మక "పుడమి" సినిమాకి మన రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి తగిన ప్రోత్సాహకాలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో "పుడమి" సినిమా నటీనటులు సాంకేతిక నిపుణులు, సినిమా దర్శకుడు సాయి కళ్యాణ్ నంద్యాల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శుభాకాంక్షలను తెలియజేశారు.



## సచివాలయ సర్వేయర్ ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప, జూలై 5 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని సచివాలయ సర్వేయర్ల బదిలీలకు సంబంధించి సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలను నమ్మొద్దని ఆయన తెలిపారు సచివాలయ సర్వేర్ ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరగాలని ఈ అంశానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్న పరిశీలించడం జరుగుతుందని బదిలీలలో ఎటువంటి అవకతవకులకు పాల్పడిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ను కలెక్టర్ ఆదేశించారు

## కోలూర్ గ్రామంలో ఘనంగా పీర్ల పండుగ సంబురాలు..



తానూర్,జూలై 05(విజన్ ఆంధ్ర): గ్రామాల్లో పీర్ల పండుగ సంబు రాలు ఘనంగా కొనసాగుతున్నాయి,మొహర్రం పర్వదినం పురస్కరిం చుకొని కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది,ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూర్ గ్రామంలో శని పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు, కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పీర్ల పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి, మొహర్రం సందర్భంగా పీర్ల ఊరేగింపు వేడుకలు పీర్ల బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు,భక్తులు అధిక సంఖ్యలో పీర్ల బంగ్లా వద్దకు వచ్చి పీర్లను దర్శించుకున్నారు,తానూర్ ఎస్సై షేక్ జుబేర్,తాజ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సురేష్ పటేల్,బి. మధవరావు,జె.దర్మేందర్,స్థానిక నాయకులు పీర్లను దర్శించు కున్నారు,ఎస్సై తో పాటు అక్కడి వచ్చిన అతిథులను పీర్ల బంగ్లా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు,పీర్ల ఊరేగింపు సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో బంగ్లా వద్ద పీర్ల పండుగ వాతావరణం సంతరించుకుంది,ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ మొఖీయర్,షేక్ పాషా,షేక్ గని,ఖుద్దుస్,బషీర్,గ్రామస్తులు షేక్ సమీ,అహ్మెద్, హైదర్,షేక్ బాబ,సలీం,అల్తాఫ్,ఇర్ఫాన్,షౌకత్ అలీ, పాషా,భక్తులు, తదితరులు, పాల్గొన్నారు..

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.